DATE: 14-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

మంగళవారం 14 జూన్, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 63
పేజీలు - 08
వెల: రూ 5/-

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో మంత్రి ఈశ్వర్ 5లో



దక్షిణాది రాష్ట్రాల్లో భయపెడుతోన్న కరోనా కేసులు
మూడు శాతానికి పైగా పెరిగిన పాజిటివిటీ రేటు 5లో

# దర్యాప్తుపై నిరసన





- ఇడి ముందు హాజరైన రాహుల్
- నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి ప్రశ్నలు
- రెండుపూటలా హాజరైన రాహుల్
- మధ్యలో గంగారామ్ ఆస్పత్రికి వెళ్లి సోనియాకు పరామర్శ
- ఇడి కార్యాలయానికి రాహుల్‌తో పాటు ప్రియాంకరాక
- కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నేతల భేటీ
- దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన
- ఢిల్లీలో ఇడి ఆఫీస్ ముందు బైఠాయించిన నేతల అరెస్ట్
- గాంధీ కుటుంబాన్ని వేధింపులకు గురిచేస్తున్న బిజెపి
- బిజెపి బెదిరింపులకు భయపడేది లేదు
- ఇడి కేసుల తీరుపై మండిపడ్డ భట్టి, రేవంత్

న్యూఢిల్లీ,జూన్13: రాహుల్‌కు ఇడి సమన్లపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి.పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ర్యాలీలు తీసి మోడీకి వ్యతిరేకంగగా నినాదాలు చేశారు. ఢిల్లీలోనూ ఎఐసిసి కార్యాలయం నుంచి ఇడి కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీలు తీసారు. ఉదయం 3 గంటల పాటు రాహుల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు విచారించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ స్టేట్‌మెంట్ ఈడీ రికార్డ్ చేసింది. రాహుల్‌కు లంచ్ బ్రేక్ ఇచ్చినట్లు ఈడీ వర్గాల వెల్లడించాయి. సోమవారం ఉదయం 11:30 నుంచి రాహుల్‌ను ఈడీ విచారించింది. ఉదయం ఈడీ విచారణ కాగానే రాహుల్ గాంధీ ప్రియాంకా గాంధీతో కలిసి గంగారామ్ ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తల్లి సోనియాను కలిసేందుకు రాహుల్ అక్కడికి వెళ్లారు. అనారోగ్య సమస్యలతో సోనియా గాంధీ ఆదివారం ఆసుపత్రిలో చేరారు. ఆమెను కలిసిన అనంతరం రాహుల్ గాంధీ మరోమారు ఈడీ ఎదుట హాజరయ్యారు. రాహుల్‌గాంధీపై ఈడీ ప్రశ్నల వర్షం కురిపించింది. అసోసియేట్ జనరల్ సంస్థలో మీ హోదా ఏమిటని ఈడీ ప్రశ్నించింది. యంగ్ ఇండియన్ సంస్థతో మీకున్న సంబంధం ఏమిటి? మీ పేరుతో ఆ సంస్థలో ఎందుకు షేర్లు ఉన్నాయి? యంగ్ ఇండియన్ సంస్థకు కాంగ్రెస్ నుంచి రుణాలు ఎందుకిచ్చారని రాహుల్‌ను ఈడీ ప్రశ్నించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ ఈడీ విచారణ నేపథ్యంలో రాహుల్ గాంధీ నివాసం వద్ద భారీగా - మిగతా 2లో

దేశానికి కావాల్సింది

# డబుల్ ఇంపాక్ట్ ప్రభుత్వం



## కేంద్రం తీరుపై మరోమారు కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,జూన్13:
దేశానికి కావాల్సింది డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కాదని, డబుల్ ఇంపాక్ట్ ప్రభుత్వమని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సెటైరికల్ ట్వీట్ చేశారు. దేశ ప్రజలను మోసం చేస్తూ, తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న కేంద్రంపై కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశానికి కావాల్సింది డబుల్ ఇంపాక్ట్ పాలన అని చెప్పారు. పనికిరాని డబుల్ ఇంజిన్లు కాదు అని కేటీఆర్ తెలిపారు. దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ.. దేశ జీడీపీకి 5.0 శాతం కంట్రిబ్యూట్ చేస్తోందని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ గణాంకాలు 2021, అక్టోబర్‌లో ఆర్‌బీఐ విడుదల చేసిన నివేదికలోనివే అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. - మిగతా 2లో

## నైరుతీ ఆగయా..

- నగరంలో పలుచోట్ల భారీ వర్షం
- 28 జిల్లాల్లో కురిసిన వానలు



హైదరాబాద్,జూన్13: నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించాయి. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా వరకు నైరుతి రుతుపవనాలు విస్తరించినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమవారం రాత్రి పలు ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. - మిగతా 2లో

## ఏపీ రూ.4,774 కోట్ల విద్యుత్తు బకాయి

- బకాయిలు చెల్లించేలా ఆదేశించండి
- హైకోర్టులో తెలంగాణ జెన్‌కో పిటిషన్ దాఖలు

హైదరాబాద్,జూన్13: ఏపీ జెన్‌కో, ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్, పెన్షన్ అండ్ గ్రాట్యుటీ ట్రస్ట్‌ల నుంచి చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేయాలన్న తెలంగాణ వ్యాజ్యాన్ని ప్రధాన న్యాయమూర్తి - మిగతా 2లో



తెలంగాణలో మోగిన

# బడి గంటలు

- రెండేళ్ల తరవాత మళ్లీ చిన్నారుల బడిబాట
- మన ఊరు-మన బడి కింద పాఠశాలల ముస్తాబు
- పుస్తకాలు అందక అంతటా ఆందోళన
- ఉత్సాహంగా స్కూళ్లకు పిల్లలు
- చాక్లెట్లతో స్వాగతం పలికిన మంత్రి సబిత

హైదరాబాద్,జూన్13: వేసవి సెలవుల తర్వాత బడిగంట మోగింది. సోమవారం నుంచి స్కూళ్లు రీ ఓపెన్ కావడంతో పిల్లలు బడిబాట పట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లన్నీ తెరుచుకున్నాయి.
వేసవి సెలవుల అనంతరం సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి.కొత్త ఆశలు, క్రొంగొత్త ఆలోచనలతో నూతన విద్యా సంవత్సరంలోకి విద్యార్థులు అడుగు పెట్టారు. అందంగా ముస్తాబైన పాఠశాలలు పిల్లలకు స్వాగతం పలికాయి. తొలిరోజు ఉత్సాహంగా విద్యార్థులు బడిబాట పట్టారు. సెలవులకు స్వస్తి పలికిన విద్యార్థులు పేరెంట్స్‌కు టాటా చెబుతూ స్కూల్‌లో అడుగుపెట్టారు. సుమారు 60 లక్షల మంది విద్యార్థులు బడి బాట పట్టనున్నారు. కోవిడ్ కేసుల పెరుగుదల, పుస్తకాల పంపిణీ పూర్తవకపోవడం, వేసవి తీవ్రత ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో సెలవులు పొడిగిస్తారన్న ప్రచారం జరిగినా..- మిగతా 2లో

## ప్రజానాడి




## 18ఏళ్లు పైబడిన వారికి బూస్టర్ డోస్

కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన మంత్రి హరీశ్ రావు

ఉచితంగా ఇవ్వాలన్న మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్,జూన్13:
ప్రభుత్వ టీకా కేంద్రాల్లో 18 ఏళ్లు పైబడిన వారికి కొవిడ్ బూస్టర్ డోస్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు.. రాష్ట్రంలో జరుగుతున్న టీబీ నిర్మూలన, కంటి పరీక్షలు, కరోనా వాక్సినేషన్ కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలో 18 ఏళ్లు పైబడిన వారికి కొవిడ్ బూస్టర్ డోస్ ఇచ్చేందుకు అన్ని ప్రభుత్వ టీకా కేంద్రాల్లో అనుమతి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నిక్షయ్ మిత్ర క్యాంపెయిన్, రాష్ట్రీయ నేత్ర జ్యోతి అభియాన్, హర్ ఘర్ దస్తక్ క్యాంపెయిన్-2.0పై - మిగతా 2లో

## గాంధీ ఆసుపత్రిలో సబ్ కాంట్రాక్ట్ లొల్లి

- నోడియా కు చెందిన జీడీఎక్స్ అనే సంస్థకు కాంట్రాక్ట్
- ఆదివారం బాధ్యతల స్వీకరణ
- సబ్ కాంట్రాక్ట్ వేరే కంపెనీకి ఇచ్చారని సిబ్బంది ఆరోపణ
- రుజువైతే చర్యలు తీసుకుంటామన్న సూపరింటెండెంట్



సికింద్రాబాద్, జూన్ 13 ( ప్రజామంటలు ):
గాంధీ దవాఖానలో శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ విభాగాల నిర్వహణ బాధ్యతలను జీడీఎక్స్ అనే కాంట్రాక్టు సంస్థ చేపట్టింది. ఈమేరకు సంస్థ ప్రతినిధులు, ఆస్పత్రి పాలనయంత్రాంగం మధ్య నియమ నిబంధనలతో కూడిన ఒప్పందం - మిగతా 5లో

## తెలంగాణలో మోగిన
# బడి గంటలు

మొదటిపేజీ తరువాయి..

ఆ ఊహాగానాలకు విద్యాశాఖ తెరదించింది. 13వ తేదీ నుంచే యథావిధిగా పాఠశాలలు పునః ప్రారంభం అవుతాయని స్పష్టం చేసిన మేరకు స్కూళ్లు తెరుచుకున్నాయి. ఃష్ట్రవ్యాప్తంగా 26,065 ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లలో 26లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. రెసిడెన్షియల్, కస్తూరిబా బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూల్స్‌లో మరో 2.5 లక్షల మంది విద్యార్థులున్నారు. ఇక 10,800 ప్రైవేటు స్కూళ్లలో 32 లక్షల మంది విద్యార్థులున్నారు. మొత్తంగా 60 లక్షల మంది విద్యార్థులు పాఠశాలల బాట పట్టనున్నారు. కరోనా ప్రభావం కారణంగా రెండేళ్ల తర్వాత ఈ విద్యా సంవత్సరం లోనే సకాలంలో స్కూళ్లు ప్రారంభమవుతుండటం గమనార్హం. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు–మన బడి' కార్యక్రమం కింద పాఠశాలల్లో సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ విద్యా సంవత్సరం నుంచే సర్కారీ బడుల్లో 1నుంచి 8 తరగతులకు ఆంగ్ల బోధన మొదలవ్వనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు 80 వేల మంది ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సిద్ధం చేసింది. వారు ఇంగ్లిష్ మీడియంలో బోధన చేయనున్నారు. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠ్య పుస్తకాలను తెలుగు, ఇంగ్లిష్ రెండు మాధ్యమాల్లోనూ ఉండేలా సిద్ధం చేశారు. పుస్తకం బరువు పెరగకుండా.. సమ్మేటివ్ అసెస్‌మెంట్?1 వరకూ ఒక భాగం, ఎస్ఏ?2 వరకు మరో భాగంగా విభజించారు. ఇంగ్లిష్ మీడియం నేపథ్యంలో ప్రభుత్వ స్కూళ్లలో ఈసారి ప్రవేశాలు పెరుగుతాయని భావిస్తున్నారు. పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న తరుణంలో ఇప్పటికీ పలు సమస్యలు వెంటాడు తూనే ఉన్నాయి. కొత్తగా ఇంగ్లిష్ మీడియం కోసం రెండు భాషల్లో ముద్రించిన పుస్తకాలు స్కూళ్లకు సరిపడా చేరలేదు. 2.10 కోట్ల పుస్తకాలు అవసరంకాగా.. ఇప్పటికీ 20 లక్షల పుస్తకాలే ముద్రించినట్లు సమాచారం. కాంట్రాక్టర్లు ఎక్కువ ధర కోట్ చేయడంతో టెండర్ల ప్రక్రియ తిరిగి మొదలుపెట్టడం, కాగితం కొరత ఆలస్యానికి కారణమని అధికారులు చెప్తున్నారు. ఈ నెలాఖరు నాటికి పుస్తకాలు అందుతాయని అంటున్నా.. మరో నెల వరకూ వచ్చే అవకాశం కన్పించడం లేదు. ఇక గత ఏడాది సర్కారీ స్కూళ్లలో యూనిఫారాలు ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఈ సమస్య కన్పిస్తోంది. 1.5 కోట్ల మీటర్ల వస్త్రం అవసరం కాగా.. ఇప్పటివరకు 60 లక్షల మీటర్లే కొనుగోలు చేశారు. మిగతాది కొని, కుట్టించి, పంపిణీ చేయాలంటే సమయం పట్టొచ్చని అధికారులు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత సమస్యగానే ఉంది. బోధనేతర సిబ్బందీ సరిగా లేరు. 2019–20 విద్యా సంవత్సరంలో 21 వేల మంది విద్యా వలంటీర్ల సేవలు తీసుకున్నారు. కోవిడ్‌తో గత ఏడాది వీరి సేవలు నిలిపివేశారు. మళ్లీ వారిని తీసుకుంటే కొంతవరకు సమస్య తీరుతుందనే అభిప్రాయాలు వస్తున్నాయి. కొద్దిరోజులుగా కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతుండటంతో.. ఈ ఏడాది కూడా విద్యా రంగం పరిస్థితి ఏమిటన్న ఆందోళనలూ వెంటాడు తున్నాయి. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 41 వేలకు పైగా ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయి. 59 లక్షల మందికి పైగా స్టూడెంట్స్ బడిబాటపట్టారు. ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రభుత్వ స్కూళ్లలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఇంగ్లిష్ మీడియం ప్రారంభం కానుంది. బడి బాటలో భాగంగా 70 వేల 698 మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లలో కొత్తగా అడ్మిషన్లు తీసుకున్నారు. ఈ సారి సర్కారి బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని అంటున్నారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ఎక్కడికక్కడ స్థానిక ప్రజా ప్రతినిధులు బడికి వెళ్లి విద్యార్థులకు స్వాగతం పలకాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఎప్పటిలాగే ఈసారి కూడా పాఠ్యపుస్తలు లేకుండానే విద్యార్థులు బడులకు వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. సాధారణంగా ఏటా బడులు ప్రారంభమైన రెండు మూడు నెలల తర్వాత పాఠ్యపుస్తకాల పంపిణీ చేస్తుంటారు. విద్యార్థులకు ఈజీగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలను తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో ఉండేలా పుస్తకాలు ప్రింట్ చేయాలని విద్యాశాఖ ఇప్పటికే నిర్ణయించింది. దీంతో ఈ సారి పాఠ్యపుస్తకాల పంపిణీ మరింత అలస్యం కానున్నట్లు చెబుతున్నారు. ఇక ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ప్రతిసారి వేసవి సెలవుల్లోనే పూర్తిచేయాలని అనుకుంటున్నా ఆచరణలో సాధ్యం కావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని 7,289 కోట్ల రూపాయలతో దశలవారీగా చేపడుతున్నామని, మొదటిదశలో 9,123 స్కూళ్లలో 3,497 కోట్లతో 12 రకాల మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి సబితారెడ్డి చెప్పారు. అయితే కరోనాతో గత రెండేళ్ల పాటు నష్టం వచ్చిందన్న కారణంగా ఈ సారి ప్రైవేటు పాఠశాలలు ఫీజులను 30 శాతం వరకు పెంచాయని పేరెంట్స్ సంఘాలు చెబుతున్నాయి. ఆన్‌లైన్ తరగతుల పేరుతో కరోనాలోనూ అందినంత దండుకున్నాయని,ఈ సారి భారీగా ఫీజులు పెంచాయని మండిపడుతున్నారు. ఫీజులు, బుక్స్, స్కూల్ యూనిఫాం, ట్రాన్స్ పోర్ట్ తో గత ఏడాదితో పోలిస్తే ఈ సారి 30 శాతం ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తోందని పేరెంట్స్ అంటున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులను విపరీతంగా పెంచుతున్నా.. ప్రభుత్వం పట్టనట్టుగా ఉంటోందని ఇప్పటికే పేరెంట్స్ అసోసియేషన్లు మండిపడుతున్నాయి. స్కూల్లు తెరవడంతో మొదటి రోజు స్కూల్స్‌కు పిల్లలు ఉత్సాహంగా వచ్చారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం నగరంలోని మెహబూబియా స్కూల్‌కు వచ్చిన మంత్రి... స్కూల్స్ రీ ఓపెన్ సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్లు ఇచ్చి వెల్ కమ్ చెప్పారు. అనంతరం సబితారెడ్డి మీడియాతో మాట్లాడుతూ...మన ఊరు మనబడి కింద స్కూళ్లను డెవలప్ చేస్తున్నామన్నారు. 9 వేల కోట్లతో 26 వేల పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇంగ్లీషు మీడియా మొదలు పెట్టామని... ప్రైవేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు ఉంటాయన్నారు. గవర్నమెంట్ స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియా ప్రవేశ పెట్టిన సీఎంకు మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. గురుకులాలల్లో 4 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. గురుకులాలల్లో సీటు కోసం ప్రజాప్రతినిధులపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయన్నారు. బడిబాట కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని, లోపాలు వెతికే ప్రయత్నం చేయవద్దని అన్నారు. మాటలు మాట్లాడకుండా ప్రభుత్వం చేస్తున్న పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతియేటా మాదిరిగా జులై మొదటి, రెండో వారంలో పుస్తకాలు, యూనిఫార్మ్ అందిస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు నుంచి పాఠశాలలు పున:ప్రారంభమైన నేపథ్యంలో అటవీ, పర్యావరణ, శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని రాంపూర్ లో ప్రాథమిక, అంగన్ వాడీ పాఠశాలలను, దర్యాపూర్ లోని ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించారు. తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టులలో విద్యార్థుల ప్రావీణ్యాన్ని కూడా మంత్రి పరీక్షించారు. చిన్నారులతో ఏబీసీడీలు చెప్పించారు. రైమ్స్ పాడాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను అభినందించారు. అలాగే పాఠశాలలో కొవిడ్ నిబంధనల అమలు తీరు, తరగతి గదుల్లో విద్యార్థుల సీటింగ్, హాజరు శాతాన్ని పరిశీలించారు. కరోనా జాగ్రత్తలు పాటిస్తూ వంద శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించాలని మంత్రి ఉపాధ్యాయులకు సూచించారు.

# దర్యాప్తుపై నిరసన

మొదటిపేజీ తరువాయి..

బలగాలు మోహరించాయి. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం వద్దకు రాహుల్‌కు మద్దతు తెలుపుతూ పెద్ద ఎత్తున చేరుకున్న నేతలు, కార్యకర్తలు. అదుపులోకి తీసుకున్నారు. ఈడీ కార్యాలయం దగ్గర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు.. ఈడీ ఆఫీస్‌కు చేరుకునే అన్ని రోడ్ల దగ్గర బారికేడ్లు, ఢిల్లీ సీనియర్ పోలీసు అధికారులు కూడా రంగంలోకి దిగారు. రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ నేతల ట్వీట్లు, అదే ట్విట్టర్ వేదికగా బీజేపీ నేతల కౌంటర్లు ఇచ్చారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వద్దకు భారీగా చేరుకున్న కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు.. రాహుల్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ ఈడీ ముందు హాజరవుతున్న తరుణంలో కాంగ్రెస్ ప్రెస్‌మీట్ పెట్టింది. కాంగ్రెస్ శాంతియుతంగా నిరసన తెలుపుతోందని, ఇంతమంది పోలీసులను మోహరించడం చూస్తుంటే కాంగ్రెస్‌కు మోదీ ప్రభుత్వం ఎంత భయపడుతుందో తెలుస్తోందని రణ్‌దీప్ సుర్జేవాలా వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌ను ఈడీ నోటీసులు, విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళనకు దిగింది. ఢిల్లీలో జరిగిన సత్యాగ్రహ మార్చ్‌లో ప్రియాంక గాంధీ వాద్రా పాల్గొన్నారు. ఇదే సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ నేతల హౌస్ అరెస్ట్ చేశారు. రాహుల్‌పై అన్నీ నిరాధార ఆరోపణలేనని.. సత్యమే గెలుస్తుందని రాబర్ట్ వాద్రా ఫేస్‌బుక్ పోస్ట్ చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో రాహుల్, ప్రియాంక భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్దకు వచ్చిన నేతలను, కార్యకర్తలను కలుసుకున్న రాహుల్.. ఆ తర్వాత అక్కడి నుంచి ఈడీ ఆఫీస్‌కు ప్రియాంకతో కలిసి వెళ్లారు.

ఈడీ కార్యాలయానికి సమీపంలో నిరసనకు దిగిన కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని కస్టడీకి తరలించారు. ఈడీ ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు రజ్నీ పాటిల్, అఖిలేష్ ప్రసాద్ సింగ్, ఎల్.హనుమంతయ్య, రణ్‌దీప్ సుర్జేవాలా, అధీర్ రంజన్, కేసీ వేణుగోపాల్, దీపేందర్ సింగ్ హుడా, అశోక్ గెహ్లాట్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. రాహుల్ గాంధీ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన ఈడీ.. రాహుల్‌ను విచారించిన ముగ్గురు ఈడీ అధికారులు.. అసిస్టెంట్ డైరెక్టర్ ర్యాంకు అధికారి రాహుల్‌ను ప్రశ్నించగా మరో అధికారి రాహుల్ స్టేట్‌మెంట్‌ను టైప్ చేసి రికార్డ్ చేశారు. డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకు అధికారి విచారణను పర్యవేక్షించారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు దాదాపు 3 గంటల పాటు విచారించింది. ఢిల్లీలో అప్రకటిత ఎమ్జర్జ÷న్సీ విధించిందని మోదీ సర్కారుపై కాంగ్రెస్ ప్రధాన ప్రతినిధి రణదీప్ సుర్జేవాలా అన్నారు. వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలను పోలీసులు అరెస్టు చేశారని ఆరోపించారు. గాడ్సే వారసులు.. గాంధీ వారసత్వాన్ని సవాల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్‌కు మోదీ ప్రభుత్వం భయపడుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సత్యం కోసం పోరాడుతోందని, దీన్ని కొనసాగిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని ఈడీ అడిగే ప్రశ్నలన్నింటికీ ఎన్నికల్లో సమాధానం చెబుతామని అన్నారు. పార్టీ సీనియర్ నేతలు రాహుల్‌కు సంఘీభావంగా ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గాంధీ కుటుంబాన్ని వేధింపులకు గురిచేస్తోందని, బిజెపి బెదిరింపులకు భయపడేది లేదని సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క హెచ్చరించారు. గతంలో ఇందిరాగాంధీని జైలుకు పంపిస్తే ఏం జరిగిందో ప్రజలకు తెలుసునని గుర్తు చేశారు.

గాంధీ కుటుంబం జోలికి వస్తే బీజేపీని తరిమికొడతామని భట్టి హెచ్చరించారు.ఇది అంతంకాదు..ఆరంభం మాత్రమేనని, ఎన్ని పోరాటాలకైనా కాంగ్రెస్ సిద్ధంగా వుంటుందన్నారు. రాహుల్, సోనియాలపై ఈ వాలనివ్వమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భాజపా తీరుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. దేశంలో కాంగ్రెస్ బలపడుతుందనే భయంతోనే భాజపా కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్... భాజపాపై తనదైన శైలిలో ఫైర్ అయ్యారు. ఎఫ్ఐఆర్ నమోదు లేకుండానే సోనియా, రాహుల్ గాంధీలకు ఈడీ నోటీసులు ఇచ్చిందని.. మండిపడ్డారు. రాహుల్‌గాంధీని ఈడీ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ.. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం తప్పు చేసిందంటే ప్రజలు నమ్మరని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందిరాగాంధీని 1979లో జైలుకు పంపిస్తే దేశం మొత్తం మద్దతుగా నిలిచి 1980లో కాంగ్రెస్‌ను గెలిపించారని వివరించారు. 2024లో మళ్లీ అదే రిపీట్ కాబోతుందన్నారు. ఈడీ, సీబీఐలు గాంధీ కుటుంబాన్ని ఏం చేయలేవన్నారు. సుబ్రహ్మణ్య స్వామి వేసిన పిటిషన్‌లో సుప్రీంకోర్టు కూడా ఎటువంటి అవకతవకలు జరగలేవని తేల్చిందని... దానితో పాటు 2017లో ఈడీ కూడా అవకతవకలు లేవని తేల్చిందని తెలిపారు. 1937లో నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రికను స్థాపించారు. సర్దార్ పటేల్ కూడా నేషనల్ హెరాల్డ్ పత్రిక ఏర్పాటులో భాగం పంచుకున్నారు. స్వాతంత్రో ద్యమంలో ప్రజల్లో ఐక్యత పెంచేందుకే నేషనల్ హెరాల్డ్ స్థాపించారు. నెహ్రూ కుటుంబం ఎన్నో నష్టాలకు ఓర్చి నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపించింది. పత్రిక నష్టాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్లు ఇచ్చి ఉద్యోగులకు జీతాలు ఇచ్చింది. భాజపా కుట్రలను వివరిస్తున్నందుకు నేషనల్ హెరాల్డ్ పత్రికపై కేసు వేయించారు. నేషనల్ హెరాల్డ్‌లో ఎలాంటి నగదు బదిలీ జరగలేదని ఈడీ 2017లోనే తేల్చింది. భాజపా పాలనలో పేదల జీవితాలు ఛిన్నాభిన్నం అయ్యాయి. మోదీ సర్కార్ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తోందని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. దేశ సమగ్రతను కాపాడాలంటే ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. రాహుల్ గాంధీకి ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్నా.. ప్రజల కోసం త్యాగం చేశారని తెలిపారు. రాహుల్ గాంధీ ఫ్యామిలీకి డబ్బే కావాలంటే .. దేశ కాంగ్రెస్ కార్యకర్తలే చందాలేసుకుని గాంధీ కుటుంబాన్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నిజంగానే గాంధీ కుటుంబానికి డబ్బులు అవసరంలేదని.. ప్రజాసేవనే వారు కోరుకునేదన్నారు. రాహుల్ కు 50లక్షలు కాదు..5వేల కోట్లు కావాలన్నా 24గంటల్లో కాంగ్రెస్ అభిమానులు ఇవ్వగలరని.. గాంధీ కుటుంబానికి ఆస్తులు, పదవులు అక్కరలేదన్నారు. అన్ని రాష్ట్రాలలోను ఈడీ కార్యాలయాల ముందు నిరసన తెలుపుతున్నామని చెప్పారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానిది అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం హయాంలో విపరీతంగా ధరలు పెరుగుతున్నాయని, పెట్రో మంట, గ్యాస్ గుబులు, నిత్యావసర ధరలు చెప్పుకుంటూ పోతే అన్నీ పెరుగుతూ వచ్చాయని రేవంత్ రెడ్డి తెలిపారు. 977లో ఇందిరా గాంధీని అవమానిస్తే ..1980లో జరిగిన ఎన్నికలో అద్భుతమైన మెజారిటీతో గెలిచిన ఇందిరా గాంధీ మళ్లీ ప్రధానమంత్రి అయ్యారని తెలిపారు. ఇవాళ తేదీ గుర్తుపెట్టుకోవాలని 13–జూన్–2022న రాహుల్ గాంధీని అవమానించారని , ఇందుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓట్లతో సమాదానం చెబుతారని చెప్పారు. 1980లో కూడా ఇందిరా గాంధీపై కేసు పెడితే.. తర్వాత వచ్చిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. జూన్ 23న సోనియా ఈడీ కార్యాలయంలో అడుగుపెడితే మోదీ పునాదులు కదుల్తాయ్ అన్నారు. గాంధీ కుటుంబం మీద ఈగ వాలినా రాజకీయంగా బతికి బట్టకట్టలేరని.. తెలంగాణ కళ సాకారం చేసిన దేవత సోనియా అన్నారు. తెలంగాణ తల్లి సోనియాను ఈడీ ఆఫీస్ కు పిలుస్తే ఉరుకుంటామా.. గాంధీ వారసులం కాబట్టి శాంతి యుతంగా నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ సంఘటనతో కాంగ్రెస్ కు సానుభూతి పెరుగుతుందని, అధికారంలోని వచ్చాక ఎవ్వరినీ వదలమన్నారు. సోనియాగాంధీని అవమానించిన వారికి తగిన బద్ది చెబుతామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## దేశానికి కావాల్సింది
# డబుల్ ఇంపాక్ట్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ఆధునిక ఆటోమొబైల్ రంగంలో హైదరాబాద్‌కు అపార అవకాశాలున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. కోకాపేట్‌లో అడ్వాన్స్ ఆటో పార్ట్స్ జీసీసీ సంస్థను మంత్రి కేటీఆర్ సోమవారం ప్రారంభించారు. అమెరికాకు చెందిన అగ్రశ్రేణి ఆటో మొబైల్ సంస్థ హైదరాబాద్‌లో రెండో అతి పెద్ద కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని కేటీఆర్ స్వాగతించారు. హైదరాబాద్‌లో వ్యాపారాలకు అద్భుత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. వచ్చే ఫిబ్రవరిలో ఫార్ములా–ఈని ప్రారంభించబోతున్నాం. అడ్వాన్స్ ఆటో పార్ట్స్ సంస్థను 65 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. 450 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. చెన్నై, బెంగుళూర్, ముంబై నగరాలంటే ఇష్టం... కానీ హైదరాబాద్ ఇంకా అభివృద్ధి చెందలన్నదే తన ధ్యేయమని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అమెరికా తర్వాత అతిపెద్ద గ్లోబల్ సెంటర్‌గా హైదరాబాద్‌ని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ లో మొదటి ఆటో మొబైల్ సంస్థ అని, ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ లాంటివి హైదరాబాద్ లో తమ అతిపెద్ద సెంటర్లని స్థాపించాయని గుర్తు చేశారు. ఇప్పుడు వాటి సరసన అడ్వాన్స్ ఆటో పార్ట్స్ నిలిచిందని చెప్పుకొచ్చారు. ఆటోమేటీవ్ రంగానికి హైదరాబాద్ లో మంచి భవిష్యత్ ఉందన్న ఆయన.. ఈవీ పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్ టెక్నాలజీ హబ్ గా మారిపోయిందని, అమెరికన్ సంస్థలు పోటీ పడి మరీ హైదరాబాద్ కి వస్తున్నాయని, ఫార్ములా–ఈ రేస్ ని హైదరాబాద్ లో నిర్వహించబోతున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 18ఏళ్లు పైబడిన వారికి బూస్టర్ డోస్

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల వైద్యారోగ్య శాఖ మంత్రులతో దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు.. రాష్ట్రంలో జరుగుతున్న టీబీ నిర్మూలన, కంటి పరీక్షలు, కరోనా వాక్సినేషన్ కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సమావేశానికి ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ, సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేత మహంతి, డీహెచ్ శ్రీనివాసరావు, పలు విభాగాల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

'తెలంగాణలో 18 ఏళ్లు పైబడిన వారికి బూస్టర్ డోస్ ఇచ్చేందుకు అనుమతివ్వండి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద 32 లక్షల కొవిడ్ టీకా డోసులున్నాయి. వాటి ముగింపు తేదీ దగ్గర్లోనే ఉంది.

మరోవైపు రాష్ట్రంలో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ టీకా కేంద్రాల్లో బూస్టర్ డోస్ ఇచ్చేందుకు అనుమతించాలి. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఇంటింటికీ టీకా కార్యక్రమంలో భాగంగా 1.30 లక్షల మందికి టీకా అందించాం. 12 ఏళ్లు పైబడిన వారికి.. మొదటి డోసు 104.78 శాతం, రెండో డోసు 99.72 శాతం పంపిణీ చేశామని హరీశ్ రావు తెలిపారు.

## గుడాటిపల్లిలో అర్ధరాత్రి ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

సిద్దిపేట,జూన్13: సిద్దిపేట జిల్లా గుడాటిపల్లిలో అర్ధరాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది. రెండు, మూడు రోజుల్లో చేపట్టనున్న గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను అడ్డుకుంటారన్న ఉద్దేశంతో పోలీసులు భూనిర్వాసితులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో గ్రామస్థులు, పోలీసుల మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గౌరవెల్లి ప్రాజెక్టుకు ట్రయల్ రన్ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అయితే పరిహారం చెల్లించకుండా ట్రయల్‌రన్ ఎలా చేస్తారంటూ భూ నిర్వాసితులు నిలదీస్తుండటంతో గ్రామంలో భారీగా పోలీసులను మోహరించారు. ట్రయల్ రన్‌ను అడ్డుకుంటారన్న ఉద్దేశంతో గుడాటిపల్లిలో సుమారు 100 మంది భూనిర్వాసితులను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో గ్రామస్థులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామంలో పోలీసులు భారీగా మోహరించారు. పోలీసుల బందోబస్తు మధ్య గ్రామంలో కెనాల్ కాలువ కోసం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పంపు నీటిని విడుదల చేసి.. ఆ నీటిని ఈ కెనాల్ ద్వారా కుడి, ఎడమ కాలువలకు అనుసంధానం చేసి సాగునీరు విడుదల చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మీడియాను గ్రామంలోకి అనుమతించడం లేదు. ఇదిలా ఉండగా.. ప్రభుత్వం, అధికారులు సామరస్యంగా తమ సమస్యలను పరిష్కరించాలి కానీ.. అర్ధరాత్రి వేళ పోలీసులతో దౌర్జన్యంగా తమ ఇళ్లపై దాడి చేయించడం ఏంటని భూ నిర్వాసితులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆడ–మగ అని తేడా లేకుండా కొట్టించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. నీళ్లు పారాల్సిన ప్రాజెక్టుల్లో నిర్వాసితుల కన్నీళు పారుతున్నాయని రేవంత్ ట్విట్టర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. భూ నిర్వాసితులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భూ నిర్వాసితులపై పోలీసుల దాడిని ఖండిస్తున్నామని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రాజెక్టు ట్రయల్ రన్ పేరుతో అర్ధరాత్రి పోలీసుల దౌర్జన్యం ఏంటని ప్రశ్నించారు. నిర్వాసితుల కాళ్లు, చేతులు విరగ్గొట్టారని ఆయన ఆరోపించారు. తలలు పగుల గొట్టారన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఫాంహౌజ్ నుంచి పాలించడం మానుకోవాలని హితవు పలికారు. వెంటనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్? చేశారు. నిర్వాసితులను ఆదుకున్న తర్వాతే పనులు ప్రారంభించాలని సూచించారు.సుమారు 100 మంది భూ నిర్వాసితులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో పోలీసులు, భూ నిర్వాసితుల మధ్య వాగ్వాదం, తోపులాటకు దారి తీసింది. పరిస్థితి అదుపు తప్పడంతో భూనిర్వాసితులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఇదెక్కి దౌర్జన్యమని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయల్ రన్ పేరుతో అర్ధరాత్రి పోలీసులు పేదల పట్ల దౌర్జన్యంగా ప్రవర్తించడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఖండించారు. చిన్నా పెద్దా, మహిళలనే తేడా లేకుండా దౌర్జన్యం చేసి కాళ్లు చేతులు విరగ్గొట్టడం, తలలు పగలకొట్టడం దారుణమన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా నిర్వాసితులను ఆదుకోకుండా ఏళ్ల తరబడి సమస్యను నాన్చుతూ కాలయాపన చేయడం అన్యాయమని అన్నారు. ఉన్నట్లుండి అర్ధరాత్రి అకస్మాత్తుగా దాడులు చేయడం ఆటవికమని ఆయన మండిపడ్డారు. రజకార్ల పాలనలో, బ్రిటీష్ పాలనలో కూడా ఇట్లాంటి అరాచకాలు చేయలేదేమో... ఇకనైనా కేసీఆర్ ఫాంహౌజ్ నుండి పాలించడం మానుకోవాలని హితవుపలికారు. మహిళల పట్ల పోలీసులు అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. అసలు అర్ధరాత్రి వెళ్లి దౌర్జన్యం చేయాల్సిన అవసరం ఏమిటో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు పూర్తిగా ఆదుకున్న తరువాత ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలని, అప్పటి వరకు బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. బాధితుల పక్షాన బీజేపీ పోరాడు తుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ భూ నిర్వాసితుల అరెస్టును టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఖండించారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ...నీళ్లు పారాల్సిన ప్రాజెక్టుల్లో నిర్వాసితుల కన్నీళ్లు పారుతున్నాయి. బీళ్లు తడపాల్సిన ప్రాజెక్టులు నిర్వాసితుల రక్తంతో తడుస్తున్నాయి. సిద్ధిపేట జిల్లా గౌరవెల్లి – గండిపెల్లి నిర్వాసితులపై అర్ధరాత్రి పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. వారికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ అండగా ఉంటుందని అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## ఏపీ రూ.4,774 కోట్ల విద్యుత్తు బకాయి

జస్టిస్ సతీశ్‌చంద్రశర్మ, జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలితో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. 'గతంలో రుణాలకు అధిక మొత్తంలో తెలంగాణ చెల్లించాల్సింది రూ. 549 కోట్లు, దీనికి వడ్డీ రూ.423 కోట్లు. మొత్తంగా రూ.972 కోట్లు రావాల్సి ఉన్నది. ఏపీ ప్రభుత్వం రూ.4,774 కోట్ల విద్యుత్తు బకాయిలు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేయాలని హైకోర్టులో తెలంగాణ జెన్‌కో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జెన్ కో, ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్, పెన్షన్ అండ్ గ్రాట్యుటీ ట్రస్ట్‌ల తరఫున టి రామకిషన్‌రావు రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

పెట్టుబడుల్లో తెలంగాణ జెన్‌కో ట్రస్ట్ వాటా చెల్లించాల్సింది రూ.1,218 కోట్లు. దీనికి వడ్డీ రూ.954 కోట్లు. మొత్తంగా రూ.2,172 కోట్లకు చేరింది. డిసంల బాండ్లలో తెలంగాణ వాటా రూ.500 కోట్లు, వడ్డీ రూ. 382 కోట్లు కలిపి మొత్తం రూ.882 కోట్లు, ఏపీ పవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.481 కోట్లు, వడ్డీ రూ.317 కోట్లతో కలిపి మొత్తం రూ.748 కోట్లు తెలంగాణకు రావాల్సి ఉన్నది.

## నైరుతీ ఆగయా..

తీనగాన వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈదురుగాలుఅలతో కూడిన వర్షం కురుసింది. రాగల 48 గంటల్లో తెలంగాణలోని మరికొన్ని ప్రాంతాలు, రెండు రోజుల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ కేంద్రం వివరించింది. రాష్ట్రంలోకి రుతువపనాల రాకతో వాతావరణం చల్లబడింది. రాగల 3 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. అదే విధంగా గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురు గాలులతోపాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. రుతుపవనాల రాకతో రాష్ట్రంలో ఈ నెల 17 వరకు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తూ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురుస్తాయని తెలిపింది. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములు గు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు ప్రాథమిక హెచ్చరిక జారీ చేసింది.



## జర్నలిస్టు పాషాకు కవులు, కళాకారుల అశ్రునివాళి

**జనగామ జూన్ 13 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ రచయితల సంఘం (జరసం) సంయుక్త ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు పాషా ఆకస్మిక మృతికి అంబేద్కర్ విగ్రహం ముందు అశ్రు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్రికారంగంలో విశేషమైన కృషి ప్రశంసనీయమని అన్నారు. పాషా మరణం పత్రికా రంగానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు రచయితలు కన్న పరశురాములు, రెడ్డి రత్నాకర్ రెడ్డి, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వర చారి పానుగంటి రామమూర్తి, జి.కృష్ణ, ఆకుల వేణుగోపాల్ రావు, పొట్టబత్తిని భాస్కర్, రేణుకుంట్ల మురళి, కన్నారపు పరశు రాములు, చీటూరు నరసింహులు, వేముల సదానందం, లగిశెట్టి ప్రభాకర్, టి రామచంద్రం, చిలుమోజు సాయికిరణ్, గూటం రమేష్, మల్యాల జనార్ధన చారి, చాపల మహేందర్, సీతారాములు, తోట జాన్, హరిహర కృష్ణ, రాసన్ రామస్వామి రత్నాకర్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## పంతుల్ల వెతుకులాట - పిల్లల బడిబాట

### ఎక్కడికక్కడ ప్రవేశాలు కల్పిస్తున్న ఉపాధ్యాయులు

**భీమదేవరపల్లి జూన్ (ప్రజామంటలు):** బడిబయట పిల్లలను గుర్తించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపే లక్ష్యంగా అధ్యాపకబృందం



కసరత్తు చేస్తోంది. మండలంలోని ములుకనూర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమములో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. నూతన ప్రవేశాలు చేపడుతూ, తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెడ్ మాస్టర్ రవిప్రకాష్ రావు, దాసరి రవీందర్, సురేష్, గణేష్, సునీలారాణి, స్వరూపారాణి, సిఆర్పి మాడుగుల హిమసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఎండి. పాషా అకాల మరణం పట్ల సంతానం వ్యక్తం చేసిన రాపోలు ఆనంద భాస్కర్



**జనగామ జూన్ 13 (ప్రజామంటలు):** అంకితభావం, క్రమశిక్షణ, సామాజిక దృక్పథం కలిగిన సీనియర్ జర్నలిస్ట్, నా శ్రేయస్సు పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ వహించే నమ్మకమైన సహచరుడు, ఆత్మీయ మిత్రుడు అయిన ఎండి పాషా అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని మాజీ ఎం.పి. రాపోలు ఆనంద భాస్కర్ సంతాప సందేశంలో అన్నారు. అతని మరణం అత్యంత విచారకరం. వృత్తిపరమైన నీతి, నిజాయతీకి మారుపేరుగా జర్నలిజంలో తనదైన ముద్రవేసుకున్నారు. ఆయన సేవలు వెలకట్టలేనివి. జనగామ మీడియా సర్కిల్‌లో ఆయన లోటు తీర్చలేనిది. మిత్రుడు పాషా కుటుంబానికి, సహచరులకు నా వినయపూర్వకమైన నా ప్రగాఢ సానుభూతిని ఆనంద భాస్కర్ వ్యక్తం చేస్తున్నారు.

## దళితరత్న గుగ్గిల్ల నర్సయ్యకు స్వర్ణ నంది పురస్కారం

**జనగామ జూన్ 13 (ప్రజామంటలు):** విజయవాడ నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరావు కళాకేంద్రంలో జరిగిన నాటా తెలుగు నంది ఇంటర్నేషనల్ అవార్డ్స్ కార్యక్రమంలో జనగామ జిల్లాకు చెందిన సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేల పోగుల ఎంపీటీసీ, కళారత్న, దళిత రత్న గుగ్గిల్ల నర్సయ్య స్వర్ణ నంది పురస్కారం సోమవారం నాడు అందుకున్నారు.




నాటా వేదిక, సిసిటివి అధ్యక్షులు డాక్టర్ నరేందర్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చైర్మన్ శేషగిరిరావు, ఎస్టీపి కృష్ణ కుమారి చేతుల మీదుగా సేవా కార్యక్రమాలకుగాను ఈ అవార్డుకు ఎంపిక చేసి అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య ప్రోత్సాహిస్తున్న వారందరుకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



జనగామ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.పగిడిపాటి సుగుణాకర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన వి.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రదానకార్యదర్శి కోండ్ర.ప్రవీణ్



జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం 10 వార్డులో మధ్యాహ్నం రెండు గంటలకు వీధి లైట్లు వెలుగుతున్నాయి. గ్రామ కార్యదర్శి ఏం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అందరినీ ప్రేమిద్దాం అవసరార్థులను ఆదుకుందాం

### - లయన్స్ గవర్నర్ ఎలెక్ట్ కన్నా పిలుపు

**జనగామ జూన్ 13 (ప్రజామంటలు):** సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రేమించాలని, అలాగే అవసారార్థులను ఆదుకుందామని లయన్స్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ కన్న పరశు రాములు కోరారు. జనగామలోని రమాదేవి ఫంక్షన్ హాల్లో జరిగిన 320ఎఫ్ జిల్లా ప్రిలిమినరీ క్యాబినేట్ సమావేశానికి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ కుర్రెంల యాదగిరి తోపాటు ఇతర బాధ్యులను పరిచయం చేశారు. కార్యదర్శి నివేదికను జిల్లా క్యాబినేట్ కార్యదర్శి నాగబండి రవీందర్ సమర్పించగా కోశాధికారి అల్లాడి ప్రభాకర్ రావు సమర్పించిన వార్షిక అంచనా బడ్జెట్ ను ఆమోదించారు. సమావేశంలో వైస్ జిల్లా గవర్నర్ లు ఎలెక్ట్ ఎన్. వేంకటేశ్వర రావు, కుందూరు వెంకట్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ లు తమ్మెర లక్ష్మీ నరసింహారావు, పోకల చందర్,




గవర్నర్ ఎలెక్ట్ లయన్ కన్న పరశురాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 80 లయన్స్ క్లబ్ ల నాయకులు రానున్న నూతన లయనిస్టిక్ సంవత్సరం 2022-23 లో అందరినీ ప్రేమించే తత్వాన్ని ప్రతి లయన్ అలవర్చుకోవాలని, అలాగే అవసారార్థులను వారి అవసర సమయంలో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఆగస్టు మాసంలో పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్న తన క్యాబినేట్ లో వివిధ విభాగాలలో పని చేయనున్న క్యాబినేట్ సభ్యులు ప్రత్యేకించి జిల్లా అడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్, జిల్లా కాసం అంజయ్య, పొట్లపల్లి శ్రీనివాసరావు క్యాబినేట్ లో గల అన్ని విభాగాల ప్రతినిధులు గ్యాట్ ముఖ్య నాయకులు డా. అజిత్ కుమార్, వి. ప్రసాద రావు, ఎన్. సుధాకరరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, కే. ఇందిరాదేవి, డి. శంకర్, చీఫ్ ఎడిటర్ చిర్ర ఉపేందర్ రెడ్డి, ఎం. బాలనర్సయ్య, రీజియన్ చైర్ పర్సన్ లు దోర్నాల వేంకటేశ్వర్లు, గంగిషెట్టి ప్రమోద్ కుమార్, రేగురి వెంకన్న, డి. వెంకటస్వామి, ఉషా మూర్త, డా. బి. లక్ష్మీనారాయణ, వణం గోపాల్ రావు వారి వారి జోన్ చైర్ పర్సన్ లు తదతరులు పాల్గొన్నారు

## నాడు పంచిన భూములపై దళితులకే సంపూర్ణమైన హక్కులు కల్పించాలి

### ఎం.ఎస్.పి జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య

**రఘునాథపల్లి జూన్ 13 (ప్రజామంటలు):** 50 ఏళ్ల కిందట దళితులకు కేటాయించిన ఇంటి ప్లాట్లను ఇతర వాటికి ఉపయోగించుకోవడం భావ్యం కాదని, నాడు పంచిన భూములపై దళితులకే సంపూర్ణమైన హక్కులు కల్పించాలని మహాజన సోషలిస్టు పార్టీ జనగామ జిల్లా ఇంచార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ అన్నారు. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామ సరిహద్దుల్లో గల భూములను గుంజుకునే చర్యలకు ప్రయత్నాలు మొదలు పెడుతున్న తరుణంలో పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల భాధ్యులతో కలిసి జిల్లా నేతలు కోడిదేటి కుమార్ మాదిగ, మండల నేతలతో కలిసి సందర్శించారు. దళిత వర్గాలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని మహాజన సోషలిస్టు పార్టీ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని, ప్రభుత్వ అధికారులు సర్పంచ్ స్పందించి అట్టి పాట్లను దళితులకు కేటాయించాలని నర్సయ్య అన్నారు.



50 ఏళ్ల కిందట దళితులకు కేటాయించినవి బలవంతంగా గుంజుకోవాలనుకోవడం దారుణమని అన్నారు. అధికార బలంతో దళితుల నివాసం నిమిత్తం ఇచ్చిన భూముల మీద కన్నేసి రాద్ధాంతం చేయాలని, చూస్తే సహించేది లేదని, దళితుల ఇంటి ప్లాట్లే కనబడుతున్నాయా? గ్రామ సర్పంచ్, రెవిన్యూ అధికారులు వారిని వేరే చోటుకి తరలించి అట్టి స్థలాన్ని అర్హులైన దళిత వర్గాలకు అందజేసి అట్టి భూములపై సంపూర్ణమైన హక్కులు కల్పిస్తూ దళితుల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి మండల నాయకులు తాళ్లపల్లి ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు గంధమల్ల అరుణ్, మేడే సుధాకర్, బాధితులు సుద్దాల కుమారస్వామి, సుద్దాల బాలయ్య, సుద్దాల మల్లయ్య, సుద్దాల పరుశరాములు, కొమురయ్య, సుద్దాల ఎల్లయ్య, సుద్దాల నరసయ్య, గోవిందు ఉప్పలయ్య, సుద్దాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి హై టెన్షన్...

## గౌరవెల్లి ప్రాజెక్ట్ భూ నిర్వాసితులపై లాఠీఛార్జ్

### పోలీసులు నిర్వాసితుల మధ్య తోపులాట
### తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్
### రాజగోపాల్ పేట పిఎస్‌కు తరలింపు

**హుస్నాబాద్ జూన్ 13 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గుడాటి పల్లిలో అర్ధరాత్రి ఉద్రిక్తత నెలకొంది.గౌరవెల్లి ప్రాజెక్ట్ ట్రయల్ రన్ ను అడ్డుకుంటామని భూనిర్వాసితులు ప్రకటించారు. దీంతో సోమవారం తెల్లవారు జామున 3:30లకు పోలీసులు నిర్వాసితులను ముందస్తు అరెస్టు చేశారు.ఈ క్రమంలో భూ నిర్వాసితులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం తోపులాట చోటు చేసుకుంది. దీంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ ఘటనలో పలువురు నిర్వాసితులు గాయపడ్డారు. దాదాపు వందమంది నిర్వాసితులను అరెస్టుచేసి






రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు,ఇలాంటి నిరసనలు వ్యక్తం కాకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని మెట్ట ప్రాంతానికి సాగునీరు అందించేందుకు చేపట్టిన గౌరవెల్లి ప్రాజెక్ట్ చివరిదశకు చేరుకుంది,దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే పంపు హౌస్ పూర్తి కావడంతో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2007లో ఈ ప్రాజెక్టు శంకుస్థాపన జరిగింది, 2015 లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.43 టీఎంసీల నుంచి 8.23 టీఎంసీలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హుస్నాబాద్ నియో జకవర్గంలోని ఒక లక్షా 60 వేల ఎకరాలకు నీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే సోమవారం తెల్లవారుజామున జరిగిన హైటెన్షన్ వాతావరణంలో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. అనంతరం పలువురు భూ నిర్వాసితులు మాట్లాడుతూ తమ విలువైన భూములను ప్రాజెక్టు నిర్మాణం కోసం అప్ప జెప్పితే పోలీసులతో కొట్టిస్తారా అని కన్నెర్ర చేశారు. పరిహారం చెల్లించాలని శాంతియుత వాతావరణంలో ఆం దోళన వ్యక్తం చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజస మన్నారు. మా ఇళ్లకు పరిహారం చెల్లించాకే ప్రాజెక్టు పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తామన్నారు.





కేంద్రంలో అధికారంలో వచ్చి 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి 14 వార్డులో నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల ఇంటి ఇంటికి ప్రచారం కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బెజ్జరపు లవన్.జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్. నరెడ్ల శంకర్. బండారి లక్ష్మణ్. ప్రణీత్. అసా౦ సురేష్, దివిటి శ్రీధర్. స్తంభంకాడి శ్యాం ,ముడుసుల రాజేందర్.కశెట్టి హరీష్ పాల్గొన్నారు.




పట్టణప్రగతి 4 వ విడితలో భాగంగా ధర్మపురి 11 వ, వార్డులో మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, కమిషనర్. సానిటరీ ఇన్స్పెక్టర్, అన్ని డిపార్టుమెంట్ల బాద్యులు కాన్సిలర్ జక్కు.పద్మ ఆర్.పీ లు పద్మ, ధర్మ, లక్ష్మీలు కారేక్రమంలో పాల్గొన్నారు.కమిషనర్, చైర్మెన్ వార్డులో ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో అనుబంధ ఆలయమైన వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారి నేరెళ్ల శ్రీధర్ ఆచార్య అనారోగ్యంతో బాధపడుతూ శివైక్యం చెందారు వారి మృతి తీరనిలోటు అని వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బుగ్గారం మండల ఎంపీపీ జడ్పిటిసి సభ్యులు బాదినేని రాజమణి రాజేందర్ తో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగి శేఖర్, పందిరి తిరుపతి, దాసరి లచ్చయ్య.



సిద్ధిపేట జిల్లా కలెక్టర్‌గా సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించిన ప్రశాంత్ జీవన్ పాటిల్. గతంలో నల్గొండ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు హుస్నాబాద్ బంద్

### -ఇంచార్జీ బొమ్మ శ్రీరాం చక్రవర్తి

**హుస్నాబాద్, జూన్ 13 (ప్రజా మంటలు):** గౌరవేల్లి భూనిర్వాసితుల పై లాఠీచార్జికి నిరసనగా నేడు హుస్నాబాద్ బంద్‌కు పిలుపు నిస్తున్నామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బొమ్మ శ్రీరాం చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు.



ఆయన మాట్లాడుతూ గౌరవేల్లి భూ నిర్వాసితులపై పోలీసులు చేసిన లాఠీఛార్జీపై ఎమ్మెల్యే సతీశ్ కుమార్ బాధ్యత వహించాలి,పోలీసులు బాధితులను విచక్షణ రహితంగా కొట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుంది. ఆదేశాల మేరకు ప్రజల మనోభావాలను దెబ్బ తీసినందుకు పోలీసుల చర్యలు ఖండిస్తూ హుస్నాబాద్ బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది, భూ - నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యే అంతవరకు బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. హుస్నాబాద్ ప్రజలు వ్యాపారవేత్తలు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వోరగంటి ఆనంద్

**తిమ్మాపూర్ జూన్13 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రానికి చెందిన కొమ్ము రవీందర్ హత్యకు గురై మరణించగా వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు శ్రీ వోరగంటి ఆనంద్ ఓదార్చి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, వోరగంటి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజా ప్రస్థానం పేరిట షర్మిళ చేస్తున్న పాదయాత్ర 92 వ రోజు ఖమం జిల్లా నియోజకవర్గం బొనకల్ మండలం అల్లాపాడ్ గ్రామంలో పాల్గొన్న వైఎస్ఆర్ టీపి స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సంగాల యూర్మియా.

# సమర్థ ప్రతిపక్షంగా కాంగ్రెస్ విఫలం

కాంగ్రెస్‌లో నాయకత్వ సమస్య మళ్లీ పుండులా సలుపుతోంది. రాహుల్‌ను పీఠంపై కూర్చోబెట్టేందుకు సోనియా చేస్తున్న ప్రయత్నాలను సీనియర్లు అంగీకరించడం లేదని తాజా ఘటనలను బట్టి అర్థం అవుతోంది. కిపిల్ సిబల్ లాంటి వారు పార్టీ వీడిపోయారు. మరికొందరు ఊగిసలాడుతున్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా మాటకు ఖాతరు చేసే పరిస్థితి కానరావడం లేదు. ఆమె చెబితే మిగతా పార్టీల వారు వింటారన్న పరిస్థితి ఎప్పుడో పోయింది. ప్రాంతీయ పార్టీలను కలుపుకుని పోయేలా కార్యాచరణ చేయడంలో రాహుల్ పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. ఉమ్మడి పోరాటాలపై పెద్దగా నమ్మకం లేనట్లుగా ఉంది. కేవలం మోడీ వైఫల్యాలపైనే తాము అధికారం లోకి వస్తామన్న ధీమాలో కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. రాహుల్ కూడా ట్విట్టర్‌కే పరిమితం అయ్యారు. ప్రజాసమస్యలపై పోరాడడంలోనూ కాంగ్రెస్ వైఫల్యం కారణంగా మోడీ విశ్వరూపం ప్రదర్శిస్తున్నారు. తనకు ఎదురులేనట్లుగా పాలన సాగిస్తున్నారు. బిజెపిలో కూడా తనకు ఎదురులేకుండా మోడీ ముందుకు సాగుతున్నారు. దీనికి కాంగ్రెస్‌లో నాయకత్వ లోపమే కారణంగా చెప్పుకోవాలి. దీనికి తోడు పార్టీలో ఉన్నా నాయకత్వ లోపంతో పార్టీ నుంచి ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పార్టీ గత చరిత్ర, వారసత్వ రాజకీయాల కారణంగా పార్టీని నడప లేమని సీనియర్లు ఎప్పటినుంచో చెబుతూనే ఉన్నారు. కపిల్ సిబాల్ లాంటి వారు చేసిన హెచ్చరికలు బేఖాతరు చేయడంతో వారు పార్టీ నుంచి తప్పుకున్నారు. రాహుల్ ప్రియాంకలకే పార్టీ బాధ్యతలను అప్పగించాల న్న భావన నుంచి సోనియా సహా ఆమె భజన పరులు బయటపడడం లేదు. పివి నరసింహారావు లాంటి మేదావి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అవసరం. రాహుల్ కూడా నాయకత్వ పటిమను ప్రదర్శించలేకపోతున్నారు. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న పెట్రో ధరలపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చినా పెద్దగా స్పందన రాలేదు. విపక్షాలను ఏకతాటి పైకి తీసుకుని రావడంతో పాటు, ముందుగా పార్టీలో ఉన్న నేతలకు, కార్యకర్తలకు నమ్మకం కలిగించేలా నాయకత్వాన్ని రూపొందించుకోవడంలోనూ కాంగ్రెస్ విఫలం అవుతోంది. మధ్యప్రదేశ్, కర్నాటక, రాజస్థాన్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడం లేదు. పార్టీని సమర్థంగా నడిపించలేని పార్టీగా కాంగ్రెస్ మిగిలి పోతోంది. కరోనా సంక్షభం కావచ్చు... పెట్రోల్ ధరలు కావచ్చు, బ్యాంకుల లూటీ కావచ్చు..ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు కావచ్చు..మోడీని నిలదీసే సత్తాలో ప్రస్తుత కాంగ్రెస్ నాయకత్వం లేదు. దీనికితోడు పార్టీలో ఉంటే లాభం లేదనుకున్న వారు జారుకుంటున్నారు. వారు జారుకునేలా కాంగ్రెస్ ప్రవర్తిస్తోంది. దాదాపు రెండేళ్ల క్రితం జ్యోతిరాదిత్య సింధియా కాంగ్రెస్‌నూ వదిలి కమలదళంలో చేరినట్టుగానే, ఇప్పుడు మాజీ కేంద్రమంత్రి సిబల్ పార్టీని విడిచిపోయాడు. పంజాబ్‌లోనూ సీనియర్ నేతలు పార్టీని వదిలారు. పార్టీ అధ్యక్ష బాధ్యతలను రాహుల్ గాలికొదిలేశాక జ్యోతిరాదిత్య బాలోనే మిగతావారు నడుస్తారని అధికులు ఊహించారు. ఇదంతా కాంగ్రెస్ అంతర్గ సంక్షోభానికి నిదర్శనంగా చూడాలి. కాంగ్రెస్‌తో ఉన్న బంధాన్ని తుంచేసుకొని ఒక్కొక్కరే పార్టీని వీడుతున్నారు. సంస్థాగతంగా బీజేపీ ఒక్కటే జాతీయపార్టీ అనీ, మిగతా వన్నింటికీ అటువంటి లక్షణాలు లేవని అంటున్నారు. ప్రజాసేవ కోసమే పార్టీ మారాననీ చెబుతున్నారు. అంటే మోడీ నాయకత్వం అందరినీ ఆకర్శిస్తుందనడంలో సందేహం లేదు. మోదీ నాయకత్వం పట్ల ఆయన ఆశాభావంగా ఉన్నారు. బిజెపిలో పరిస్థితులు ఎలా ఉన్నా కాంగ్రెస్‌లో మాత్రం




ఆశాజనకంగా లేవనే చెప్పాలి. ఈ పార్టీ అధికారం లోకి వస్తుందన్న నమ్మకం కేంద్రంలో కానీ, రాష్ట్రంలో కానీ లేకుండా పోయాయి. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పెద్దగా చొరవ తీసుకోలేక పోతున్నది. ఇకపోతే కాంగ్రెస్ పార్టీకి భారీ శస్త్ర చికిత్స అత్యవసరమని ఆ పార్టీ సీనియర్ నేత ఎం వీరప్ప మొయిలీ గతంలో చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఉన్న అధ్వాన్న పరిస్థితులను సూచిస్తున్నాయి. కేవలం వారసత్వం, గత చరిత్రపై ఆధారపడితే విజయం సాధించలేమని మొయిలీ నిర్మొహమాటంగానే అన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ఆత్మావలోకనం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో విజయం సాధించా లంటే పార్టీకీ శస్త్ర చికిత్స అత్యవసరమని గుర్తించాలి. శస్త్ర చికిత్స చాలా ఆలస్యమైందని, ఇది ఇప్పటి కిప్పుడే అవసర మని, రేపటికి వాయిదా వేయకూడదని గుర్తించి ముందుకు సాగాలి. పార్టీ బాధ్యత లను అప్పగించేటపుడు సైద్ధాంతిక నిబద్ధతగల నేతలకు ప్రాధాన్యతనివ్వాలి. పార్టీలోని నేతల సమర్థతలను పార్టీ అధిష్టానం సరైన రీతిలో మదింపు చేయాలి. అర్హత లేని వారిని నేతలుగా తీర్చిదిద్దడం లాభం లేదని గుర్తించాలి. . కాంగ్రెస్ తన వ్యూహాలను పునరాలోచించుకోవాల్సి అసవరం ఉంది. సమర్థులు కానివారికి పదవులు ఇవ్వకుండా, కేవలం వందిమాగధులతో పార్టీన ఇనడపలేమని గుర్తించాలి. పార్టీని పునర్వ్యవస్థీకరించాలి. ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నిలదొక్కుకోక పోతే.. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మరింత కష్టమవుతుందని కూడా పార్టీలో కొందరు ఇప్పటికే హెచ్చరించారు. కాంగ్రెస్ కేవలం వారసత్వంపై ఆధారపడకూడదని, ప్రధాని మోడీ చేస్తున్న పోటాపోటీ రాజకీయాలకు తగినట్లుగా మనల్ని మనం తీర్చి దిద్దుకోవాల్సిందేనని అంటున్నారు. మోడీని ఓడించడం సాధ్యం కాని విషయమేమీ కాదని, కాంగ్రెస్‌ను గాడిలో పెడితే మోడీని ఓడించవచ్చునంటున్నారు. దానికి తగినట్లుగా పార్టీలో మార్పులు చేయాలని, వాయిదా వేయకూడదని తెలుసుకోవాలి. నిజానికి ఇదే అభిప్రాయాన్ని కొంచెం భిన్నంగా కపిల్ సిబాల్ కూడా వ్యక్త పరిచారు. సాధ్యం కాదని తెలసి ఎస్పీలో చేరి రాజ్యసభకు ఎన్నికయ్యారు. పార్టీలో అత్యంత సీనియర్లకు కూడా పెద్దగా నిర్మణయాత్మక శక్తి లేదు. కాంగ్రెస్ తాజా పరిస్థితుల ఆధారంగా ఆత్మవలోకనం చేసుకుంటుందా




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# చదువుకున్న పుల్లయ్య

పుల్లయ్య అనాధ బాలుడు. రహదారి ప్రక్కన చిన్న వ్యాపారం చేసుకొంటూ జీవనం సాగించేవాడు.ఒక రోజు సైనిక భటులు వచ్చి "బాల కూలీల నిర్మూలన చట్టం మన రాజ్యంలో అమలు చేసినందువలన నీవు ఇక్కడ బాల కూలీగా పనిచేయకూడదు." అంటూ అడ్డుకొన్నారు.

"బాల్యం దశలో కూలీపనికి వెళ్లకుండా పాఠశాలకు వెళ్లడం వలన ఉత్తమ పౌరులుగా మారుతారని రాజుగారు చెప్పిన సంగతి నాకు తెలుసు. నేను బాల కూలీగా పని చేయడం లేదు. ఉదయం వేళ గురుకుల పాఠశాలలో చదువుకొంటూ నా జీవన భృతి కోసం ఈ రహదారి ప్రక్కన నేనొక యజమానిగా వ్యాపారం చేసుకొంటున్నాను." అంటూ చెప్పగానే సైనిక భటులు వెళ్ళిపోయారు.

కొన్ని రోజుల తరువాత ఒక సాయంత్రం వ్యాపారం ముగించుకొని ఊరిబయటవున్న గుడి ఆవరణలో పడుకొన్నాడు పుల్లయ్య. అర్ధరాత్రి సమయాన ఇద్దరు వస్తాదులు కాగడాలతో వచ్చి పుల్లయ్యను పట్టుకొని ఎద్దుల బండిలో బలవంతంగా ఎక్కించాడు.

"అయ్యా ఎవరు మీరు ఎందుకు మమ్మల్ని ఇలా తీసుకెళ్తున్నారు "అడిగాడు పుల్లయ్య.

"మా యజమాని బాల కూలీల కోసం పిల్లలని తీసుకొని రమ్మంటే తీసుకెళు _న్నాను." అన్నాడు ఒక వస్తాదు.

"అయ్యా నగరం వైపు వెళ్లకుండా వెళ్తున్నారెందుకూ "అడిగాడు పుల్లయ్య

"ఈ రాజ్యంలో బాల కూలీలను నిషేదించారు. మా యజమాని పొరుగు రాజ్యానికి తీసుకొనివెళ్ళి అక్కడ మిమ్మల్ని బాల కూలీలుగా ఉపయోగించుకొంటారు."అన్నాడు వస్తాదు

ఆ మాటలు విన్న పిల్లలందరూ భయంతో వణికి పోయారు. ఇద్దరు వస్తాదులు బండి ఎక్కి నడపసాగారు.

పులి అరుపుకు ఎద్దులు ముందుకెళ్లడానికి ముండికేయడంతో బండ్లు



నిలిపి వేశారు. పిల్లలను కిందకు దిగమన్నారు వారందరూ ఒక చెట్టుకిందికి వెళ్లారు. వస్తాదులిద్దరూ ఎద్దులను బండినుండి విడదీసి మరో చెట్టుకు కట్టారు , వాళ్ళు ఆ పని చేసేలోగా పుల్లయ్య అక్కడున్న బాలలతో 'ఎప్పటికీ దైర్యంగా వుండాలని మా పంతులు చెప్పారు. ఒక పుల్లను వంచడం, వించడం చాలా సులభమైన పని ,కానీ పుల్లలన్నీ ఒక కట్టగా వుంటే వించడానికి వంచడానికి వీలుకాదు. మనం ఐక్యతతో ఉండాలి.అప్పుడే మనం సులభముగా తప్పించుకోగలము " అంటూ తన ఆలోచన ప్రక్కనున్న వాడి చెప్పిన తరువాత అందరికీ చెవులలో చెప్పమన్నాడు.

" తెల్లవారే వరకు ఇక్కడే కూర్చోండి."అంటూ ఒక వస్తాదు చెప్పాడు.

అప్పటికే అక్కడున్న చెట్టుకొమ్మలను, ముళ్ళకొమ్మలను చేతిలోవుంచుకొన్న పిల్లలందరూ ఒక్కసారిగా ఆ ఇద్దరు వస్తాదులను కొట్టడం ప్రారంభించడంతో ఒక్కసారిగా పడిపోయారు. మరొకఅబ్బాయి ఎద్దుకు కట్టిన తాడును తీసి వారిద్దరినీ కట్టివేసారు

తెల్లవారాక పిల్లలందరూ కలసి రాజధాని నగరానికి వెళ్లి దారిలో కనబడిన సైనిక భటులకు చెప్పారు.

సైనిక భటులు ఆ వస్తాదులను , వాళ్లకు పని చెప్పిన యజమానిని ఖైదు చేసారు.

పాఠశాలకు వెళ్లడంవలన పుల్లయ్యకు తెలివితేటలు వచ్చిందని రాజుగారు మెచ్చుకొంటూ బహుమతులిచ్చారు.

ఓట్ర ప్రకాష్ రావు
తిరుత్తణిజి
09787446026

# వ్యవసాయ సంబంధిత పర్వం ఏరువాక

## జ్యేష్ఠ పూర్ణిమ ఏరువాక పూర్ణిమ సందర్భంగా..

భిన్న సంస్కృతులు, సంప్రదా యాలు, భాషలు, ధర్మాలు, ప్రజలకు కేంద్రస్థానమై, అఖండ మరియు అవిభాజ్యమైన సంస్కృతికి మూలాధారమైన భారతావని, ప్రాచీన కాలం నుండి, వ్యవసాయ ప్రధాన దేశం కావడం గ్రామీణులలో, అధిక సంఖ్యాకులు రైతులే కావడం, ఎడ్లు మరియు నాగళ్ళతో విడదీయరాని బంధం, అనుబంధం ఏర్పరుచుకోవడాలు మనదేశానికి ప్రత్యేకం. కొన్ని పంచాంగాలలో, జ్యేష్ఠ పూర్ణిమకు వృషభ పూజా, హల ప్రవాహ: మున్నగు పేర్లు పేర్కొన బడుతు న్నాయి. ఎద్దులను పూజించడం, నాగలి సాగించడం, ఆనాటి విధి కృత్యాలని చెప్పబడుతున్నాయి. సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్న ప్రకారం "ఆంధ్ర దీపికా నిఘంటువు"ను బట్టి "ఏరు" అనగా "సర్వ అవయవములు గల నాగలికి, ఎడ్లను పూనినది" అని అర్థం. "ఏరు వాక" అంటే "ఎద్దులను కట్టి దున్నుటకు సిద్ధపరచిన నాగలి" అని అని శబ్ద రత్నాకర నిఘంటువు స్పష్టం చేస్తున్నది. "ఏరువాక" అంటే దున్నుటకు ఆరంభం అని అర్థం. అనగా దుక్కి యొక్క ప్రారంభం. ఏరువాక వర్షరుతువు ఆరంభ దశలో రైతులు ఆచరించే పండు గగా భావించ బడుతున్నది.

కర్షకులకు ఎద్దులే జీవిత సర్వస్వం, వాని పూజ కృతజ్ఞతా సూచకము, ప్రశంసనీయము. కనుక వ్యవసాయ దారులకు జేష్ఠ పౌర్ణమి ప్రధానమైన పండుగగా కనిపిస్తుంది. వర్షాలు కురిసి, భూమి పదును అయినచో, పునర్వసు కార్తెలో పునాస విత్తనాలు వేయడం పరిపాటి. పునర్వసు నుండి "పునాస" పదం ఏర్పడినట్లు చెబుతారు. పునర్వసు కార్తెలో పునాస విత్తనాలు వేయడం సనాతన సంప్రదాయం. జ్యేష్ఠ పూర్ణిమను "ఏరువాక పూర్ణిమ" అంటారు. ఈనాడు ఎద్దులకు మై కడిగి, కొమ్ములకు రంగులు వేసి, గజ్జలు, గంటలు, అద్దాలు, కుచ్చులు మెడకు కట్టి, అలంకరించే ఆచారం అనాదిగా ఆచరణలో ఉంది. పొద్దున్నే పొంగలి (పులగం) చేసి ఎద్దులకు పెట్టి, వాటిని వేసే గాడికి, దూప దీప నివేదన మొనర్చి, తమ జీవిత సర్వస్వాలు అయిన ఎద్దులకు, కృతజ్ఞత తెలుపుకునే వేడుకే "వృషభోత్సవం". దీని గురించి "అనడుత్సవం" పేరుతో అధర్వణ వేదములో వివరించబడింది. కన్నడిగులు "కారుణి పబ్బం" అంటారు.

ఏరువాక పౌర్ణమిని "వృషభ యజ్ఞం" అంటారు. జైమినీయ "న్యాయ మాలా" గ్రంథ మందు "హలాధికరణం"లో, ఈ పండుగ గురించి పేర్కొనబడింది. ఔత్తరాహికులు వృషభ యజ్ఞం, జేష్ఠ పౌర్ణమి నాడు చేయడం ఆచారమై ఉంది. దీని విధి నిషేధికము శ్రౌత సూత్రమున కలదు. ఇది తొలుత హల కర్మము. అంకురారోపణం అనే విప్రుల కర్మ సంబంధంగా పరాశర, బోధనాది గృహ్య





సూత్రములలో పేర్కొనబడింది. వ్యవసాయం బ్రాహ్మణులు చేయుట మానిన తర్వాత, అమంత్రకంగా ఆచరించడం ప్రారంభమైనదిగా భావించ బడుతున్నది. ఇందుకు సంబం ధించి, ఏరువాక, నాగలి గురించి జానపద గేయాలు, పాటలు, సినీ సాహిత్యంలో ప్రత్యేక ప్రస్తావన అంశాలుగా ఉన్నాయి. పారస్క రుడు తన గృహ సూత్రాలలో... హల కర్మ కు "జేష్ఠ, అని స్వాతి" నక్షత్రాలు మంచివని పేర్కొన్నాడు. ఈనాడు ఓషధీపతి అయిన చంద్రుడు, హల కర్మకు మంచి నక్షత్రమైన జేష్ఠకు, దగ్గరగా ఉంటాడు. వ్యవసాయదారులు ఈ రోజున ఎవరికీ అప్పులు ఇవ్వరు. డబ్బులు పెట్టి ఏమి కొనరు. కావలసిన వస్తు సామగ్రి మందు రోజునే తెచ్చి పెట్టుకుంటారు. ఏరువాక సాగిన నాడు నిప్పు కూడా పెట్టరు. ఇంట్లోని వస్తువులు బయటికి తీసుకెళ్లరు.

"ఎద్దు లేని సేద్యం సద్ది లేని పయనం, ఎడ్లు, వడ్లు ఉన్నవాడిదే వ్యవసాయం ఎక్కువ వెల పెట్టి గుడ్డను తక్కువ వెల పెట్టి గొడ్డును కొనకూడదు". "కర్ర మన్ను అయితే కాపు బతుకుతాడు. దుక్కి గల భూమి దిక్కు గల మనుష్యుడు చెడడు". ఇలాంటి సామెతలు వల్ల ఎద్దుల, దుక్కి ప్రాముఖ్యం స్పష్టం అవుతున్నది.

"బండలు పగిలే భరణి కార్తె ఎండలు వెనకబడి, మృగశిర కార్తెతో ముంగిళ్ళు చల్లబడతాయి". ఆ పైన ఆరుద్ర వాన... అదనపు వాన. ఇది వ్యవసాయానికి అనువైన కాలం. "రోహిణిలో విత్తనాలు చల్లితే, రోళ్ళు నిండని అల్పపు పంట" అని రైతులకు అనుభవ అ పునరుక్త అంశం.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# తెలంగాణలో విజనరీనేత కెసిఆర్

### ఎనిమిదేళ్లలో అనేక అద్భుతాలు
### దేశానికి ఆదర్శంగా కెసిఆర్ పాలన: తలసాని

హైదరాబాద్,జూన్13: ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక గొప్ప విజన్ ఉన్న నాయకుడని, ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 8 సంవత్సరాల లో అనేక అద్భుతాలు చోటుచేసుకున్నాయని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. దేశంలోనే గొప్ప పాలనను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రపంచ దేశాలలో ఎంతో గౌరవం, ప్రత్యేక గుర్తింపు ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.




కుటుంబ సభ్యులతో కలిసి లండన్ పర్యటనలో ఉన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అక్కడి తెలుగు ప్రజలు ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాలు, ప్రకృతిని పూజించే బతుకమ్మ పండుగలను నేడు అనేక దేశాలలో నిర్వహించడం తెలుగు ప్రజలుగా మనకెంతో గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా బోనాల పండుగకు సంబంధించిన బ్రోచర్ ను మంత్రి ఆవిష్కరించారు. సంస్కృతి, సాంప్రదాయాలు మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తి అని, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మనం ఎక్కడ ఉన్నా మన మూలాలను మరువద్దని పిలుపునిచ్చారు. మంత్రితో పాటు ఈ కార్యక్రమంలో యువనేత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ (బజీతి ÷ఖతిసజీని ÷ూజీటజీల) తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి ప్రత్యామ్నాయం బిఆర్ఎస్

కరీంనగర్,జూన్13: బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్సే అని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సిఎం కెసిఆర్ జాతీయ పార్టీ ప్రకటించడంతో బిజెపికి ముచ్చెమటలు పోస్తున్నాయని అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... గుజరాత్‌లో కనీసం తాగునీరు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యంలో బిజెపి పాలకులకు ఉన్నారని మండిపడ్డారు. లేదన్నారు. తెలంగాణ పథకాలపై దేశ వ్యాప్త చర్చ జరుగుతోందని తెలిపారు. ఇన్నాళ్లు ప్రత్యామ్నాయ పార్టీ లేకనే బీజేపీని ప్రజలు భరించారన్నారు. ఎన్టీఆర్ 13 నెలల్లోనే ప్రజల ఆదరణతో అధికారంలోకి వచ్చారని మంత్రి గంగుల కమలాకర్ గుర్తుచేశారు. ఎన్టీఆర్ తరవాత ఇప్పుడు కెసిఆర్ ప్రజల కోసం ఎన్నో పథకాలతో ముందుకు వెళు తున్నారని అన్నారు. బీజేపీకి ప్రత్యామ్నాయంగా సీఎం కేసీఆర్‌ను దేశ ప్రజలు చూస్తున్నారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో అతి తక్కువ కాలంలోనే ప్రతి ఎకరాకూ నీరందించేలా సీఎం కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారని, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అనేక రాష్ట్రాల్లో తాగునీటి కోసం మహిళలు కిలోమీటర్ల కొద్ది నడిచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. నదుల్లో సమృద్ధిగా నీళ్లున్నప్పటికీ సాగు నీటిని అందించడంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలన్న ప్రజల ఆకాంక్ష మేరకు కేంద్ర రాజకీయాలవైపు కేసీఆర్ వెళ్తున్నారని తెలిపారు.

# భూకబ్జా రాయుళ్ల భరతం పడతాం

### మెడికల్ కాలేజీ పేరుతో భూదందదా
### మోడీ ఎనిమిదేశ్ల పాలనై చర్చలో ఎమ్మెల్యే రఘు

మహబూబాబాద్,జూన్13: టీఆర్ఎస్ నేతల భూకబ్జాలు, హత్యా రాజకీయాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తానని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రకటించారు. మెడికల్ కాలేజి పేరుతో భూ దందాకు తెరలేపారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ వ్యవసాయం చేస్తే ఎకరాకు కోటి రూపాయల ఆదాయం వస్తుంటే.. రాష్ట్రంలోని మిగతా రైతులకు ఎందుకు రావట్లేదో కేసీఆర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తున్న, నిలదీస్తున్న బీజేపీని తిట్టడమే టీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు.

సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని యశోద గార్డెన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 8 ఏళ్ల ప్రజా సంక్షేమ పాలన సదస్సుకు ఎమ్మెల్యే రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావు, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ రాష్టం ఏర్పడి 8ఏండ్లు అయినా గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయలేదన్నారు.

తండాలు గ్రామ పంచాయతీలు అయ్యాయి కానీ అభివృద్ధి మాత్రం జరగలేదన్నారు. దేవాలయాల నుండి వచ్చే ఆదాయాలను మజీదుల అభివృద్ధికి ఉపయోగిస్తున్నారని, తండాలో ఒక్క సేవాలాల్ గుడి కూడా కట్టలేదన్నారు. మహిళల ఆత్మగౌరవం కోసం ఇంటింటికి మరుగుదొడ్డి, ఉజ్వల పథకం ద్వారా ఉచితంగా సిలిండర్ ఇచ్చిన ఘనత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదని రఘునందన్ రావు వివరించారు. కాంగ్రెస్ హయాంలో ఒక ఎల్ఇడి బుల్బు ధర 600 రూపాయలు, ప్రధాని నరేంద్రమోడీ హయాంలో దాని ధర 70 రూపాయలు అయిందన్నారు. దేశంలో అత్యధికంగా జాతీయ రహదారులను నిర్మించిన ఘనత మోడీ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ప్రధాని బాధ్యతలు చేపట్టాక 8 సంవత్సరాల కాలంలో ఒక్కరోజు సెలవు పెట్టని నాయకుడు ప్రధాని నరేంద్రమోడీ అని ఎమ్మెల్యే రఘునందన్ రావు కొనియాడారు. పోడు భూములకు పట్టాలివ్వకుండా గిరిజన ఆదివాసీలకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. మానుకోటలో భూ కబ్జాలు హత్యలపై అసెంబ్లీ లో ప్రస్తావిస్తానన్నారు. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఎవరైనా ప్రశ్నిస్తే అరెస్టులు, హత్యరాజకీయలు చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. గిరిజనులకు ఆదివాసీలకు కేంద్రంలో సముచిత స్థానం ఇచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానిదని, భాజపా అధికారంలోకి రాగానే పోడుభూములకు పట్టాలిస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ పేరుతో డబ్బులు వసూలు చేసే వారిని తరిమికొట్టాలని ఎమ్మెల్యే రఘునందన్ రావు సూచించారు.

## దక్షిణాది రాష్ట్రాల్లో భయపెడుతోన్న కరోనా కేసులు

### మూడు శాతానికి పైగా పెరిగిన పాజిటివిటీ రేటు

### 8000 కొత్త కరోనావైరస్ కేసులు నమోదు



హైదరాబాద్,జూన్13: దాదాపు నాలుగు నెలల విరామం తర్వాత దేశ వ్యాప్తంగా రోజువారీ కరోనా కేసుల పాజిటివిటీ రేటు మూడు శాతానికి పైగా పెరిగింది. కాగా, సోమవారం దేశంలో 8000 కొత్త కరోనావైరస్ కేసులు వెలుగుచూశాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కాగా, సోమవారం 10 మంది మరణించారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 5,24,771కి చేరుకుంది. 70 శాతానికి పైగా మరణాలు కొమొర్బిడిటీల వల్లే సంభవించాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. గత 24 గంటల్లో దేశంలో యాక్టివ్ కేసులు 3,482కు పెరిగాయి. 0.11 శాతం యాక్టివ్ కేసులు దేశంలో గత 24 గంటల్లో 3,482 పెరిగాయి. ఇప్పటివరకు నమోదైన మొత్తం ఇన్‌ఫెక్షన్లలో 0.11 శాతం ఉన్నాయి. భారతదేశంలో వ్యాక్సినేషన్ డోస్‌లు ఇప్పటివరకు 195.19 కోట్లను అధిగమించాయి. ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 23 కొత్త కేసులు నమోదయ్యాయి. మొత్తం కేసుల సంఖ్య 23,20,121కి చేరుకుంది. కాగా, యాక్టివ్ కేసులు 10 పెరిగాయి. ప్రస్తుతం మొత్తం 136 కేసులు రాష్ట్రంలో ఉన్నాయి. గత 24 గంటల్లో 13 మంది రికవరీ అయ్యారు. రాష్ట్రంలో యాక్టివ్ కేసులు రెండు నెలల్లో మొదటిసారిగా గత వారం 100 దాటాయి, ఇది రాష్ట్రంలో మళ్లీ అంటువ్యాధుల నెమ్మదిగా పునరుద్ధరణను సూచిస్తుంది. తెలంగాణలో ఆదివారం 129 కొత్త కేసులు నమోదయ్యాయి. మొత్తం కేసుల సంఖ్య 7,94,458కి చేరుకుంది. కొత్త మరణాలు లేవు. ఈ సంఖ్య 4,111 వద్ద ఉంది. కొత్తగా నమోదైన 129 కేసుల్లో 104 రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనే నమోదవడం గమనార్హం. గత 24 గంటల్లో 67 మంది వైరస్ నుంచి కోలుకోవడంతో, యాక్టివ్ కేసుల సంఖ్య 1039కి చేరుకుంది. మూడు నెలల్లో యాక్టివ్ కేసుల సంఖ్య 1000 మార్కును దాటడం ఇదే మొదటిసారి. ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కేసులు పెరుగుతున్నప్పటికీ, ఆసుపత్రిలో చేరడం, వ్యాధి తీవ్రత చాలా తక్కువగా ఉన్నందున భయపడాల్సిన అవసరం లేదు. వచ్చే ఆరు వారాల పాటు ఈ తీవ్రత కొనసాగే అవకాశం ఉందని ఆయన అన్నారు. కోవిడ్ కేసులు ఎక్కువగా ఉన్నప్పటికీ, కేరళ రోజువారీ బులెటిన్‌లను అందించడం లేదు. కేరళలో ఓమిక్రాన్ వేరియంట్ కేసులు మాత్రమే నమోదవుతున్నాయని ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ పేర్కొన్నారు. ఆదివారం 249 కొత్త %జూ౦×ణ%-19 కేసులు వెలుగుచూశాయి. ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి తిరిగి వచ్చిన 10 మందితో సహా, ప్రస్తుత యాక్టివ్ కాసుల సంఖ్య 1332కి పెరిగింది. చెన్నైలో 124 కొత్త కేసులు నమోదయ్యాయి. మిగిలిన కేసులు 18 జిల్లాల్లో విస్తరించాయి. 733 యాక్టివ్ ఇన్‌ఫెక్షన్‌లతో జిల్లాల్లో రాష్ట్ర రాజధాని ముందంజలో ఉంది. తమిళనాడు ఆరోగ్య మంత్రి మా సుబ్రమణియన్ మాట్లాడుతూ, "ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు తమిళనాడు %జూ౦×ణ%-19 ప్రోటోకాల్‌లను సడలించలేదు. కొత్త కేసుల పెరుగుదలతో, విద్యా సంస్థలు తిరిగి తెరవడానికి సిద్ధంగా ఉన్న పాఠశాలల్లో ఇప్పటికే కోవిడ్ నిబంధనలు అమలు చేస్తున్నారు" అని తెలిపారు. దాదాపు 93.91 శాతం మందికి మొదటి డోస్ ఇవ్వగా, 83.11 శాతం మందికి రెండవ డోస్ ఇచ్చారు. దాదాపు 42.54 లక్షల మంది ప్రజలు తమ మొదటి డోస్ వ్యాక్సిన్‌లను ఇంకా అందుకోలేదు. 1.21 కోట్ల మంది ప్రజలు రెండవ డోస్ తీసుకోలేదు.

## గాంధీ ఆసుపత్రిలో సబ్ కాంట్రాక్ట్ లొల్లి

(ఎంఓయు) కుదిరింది. గాంధీ ఆస్పత్రిలో రోగుల సంఖ్య నానాటికి పెరుగుతుండటంతో బెడ్స్ సంఖ్యను 1012 నుంచి 1518కి ఇటీవల పెంచారు. వీరితోపాటు మరో 500 మందికి అదనంగా వైద్యసేవలు అందిస్తున్నారు. పేషంట్ల సంఖ్యకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని నిర్ణయించిన ప్రభుత్వం నూతన పారిశుధ్య పాలసీ ప్రకారం ఈ పొక్యూర్‌మెంట్ టెండర్లను ఆహ్వానించగా, ఉత్తరప్రదేశ్ నోయిడాకు చెందిన జీడీఎక్స్ సెక్యూరిటీ అండ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ అనే సంస్థ టెండర్లను దక్కించుకుని, నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. ప్రస్థుతం గాంధీలో 187 మంది పారిశుధ్య కార్మికులు, పేషెంట్ కేర్ టేకర్లు, 103 మంది సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీరికి నెలకు సుమారు రూ.8000 వేతనం ఇస్తున్నారు. గతంలో కాంట్రాక్టు సంస్థకు పడకకు రూ.5018 చెల్లించేవారు. ప్రస్థుతం పడకకు రూ.7500లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో గాంధీలో పడకల సంఖ్య పెరగడం, నూతన శానిటేషన్ పాలసీ అందుబాటులోకి రావడంతో ఇప్పుడు ఉన్న సిబ్బందితో పాటు అదనంగా మరో 300 మందిని నియమిస్తారని, కార్మికుల వేతనం రెట్టింపు రూ.15600 అవుతుందని ఆస్పత్రికి చెందిన ఓ సీనియర్ అధికారి వివరించారు.



### నిబంధనలు కు నీళ్ళు..మొదటి రోజే షాక్ ఇచ్చిన కొత్త సంస్థ ...

గాంధీలో శానిటేషన్, సెక్యూరిటీ కాంట్రాక్టును దక్కించుకున్న జీడీఎక్స్ సంస్థ మొదటి రోజే నిబంధనలకు నీల్లోదిలి ఆస్పత్రి అధికారులు, కార్మికులకు షాక్ ఇచ్చింది. స్థానికంగా ఉంటున్న ఓ కాంట్రాక్టు సంస్థకు సబ్‌లీజ్‌కు ఇచ్చినట్లు తెలుసుకున్న కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సదరు సంస్థ గతంలో గాంధీ కార్మికులకు ఇవ్వాల్సిన రెండు నెలల వేతనం ఇవ్వకుండా ఎగ్గొట్టిందని, నిబంధనలకు వ్యతిరేకంగా ఇప్పుడు తిరిగి అదే సంస్థకు సబ్‌లీజ్ ఎలా ఇస్తారని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. సదరు సంస్థ పేరుతో ముద్రించిన బెల్ట్, టోపీలు, దుస్తులను వేసుకునేందుకు కార్మికులు నిరాకరించారు. ఆ సంస్థ వాహనం కూడ ఆదివారం గాంధీకి రావడం గమనార్హం. ఇన్నాళ్ళకు తమ జీతాలు పెరుగుతున్న వేళ తమ పొట్ట కొట్ట వద్దని, జీతాలు సరిగా ఇవ్వని సబ్ కాంట్రాక్ట్ లకు అవకాశం ఇవ్వవద్దని వారు అధికారులను వేడుకుంటున్నారు.

సబ్ లీజ్.. సబ్ కాంట్రాక్టు ఇస్తే చర్యలు తప్పవు
రాజారావు, గాంధీ సూపరింటెండెంట్

టెండరు దక్కించుకున్న జీడీఎక్స్ సంస్థ ప్రతినిధులు మహేష్ సీ శర్మ, అనురాగశర్మలు గాంధీలో తన సమక్షంలోనే ఒప్పందపత్రాలపై సంతకాలు చేశారని, నిబంధనలకు వ్యతిరేకంగా సబ్‌లీజ్, సబ్ కాంట్రాక్టు ఇచ్చినట్లు రుజువు అయితే జీడీఎక్స్ సంస్థపై చర్యలు తప్పవని వివరణ ఇచ్చారు. మరోమారు సంబంధిత సంస్థ ప్రతినిధులతో మాట్లాడానని, రెండు రోజుల్లో కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందికి తమ సంస్థకు చెందిన బెల్ట్, క్యాప్, యూనిఫారాలు , ఇతర వస్తువులు అందిస్తామన్నారని తెలిపారు. ఆదివారం జరిగిన ఘటనపై విచారణ చేపడతామని వివరించారు.

## బిజెపిని ఎదుర్కొనే సత్తా కెసిఆర్‌కు మాత్రమే ఉంది

### దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయం తీసుకు రావాల్సిందే

### మోడీ విధానాలతో దేశం తీవ్రంగా నష్టపోతోంది

### దేశ రాజకీయాలపై కెసిఆర్‌కు బాగా అవగాహన ఉంది

### ఆయన మంచి కమ్యూనికేటర్ అన్న ఉండవల్లి

### మరోమారు కలసి రాజకీయాలపై చర్చిస్తామన్న ఉండవల్లి

విజయవాడ,జూన్13: దేశ రాజకీయాలపై ఉండవల్లి అరుణ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉండవల్లి సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ వ్యతిరేకులను ఏకంచేసే శక్తి కేసీఆర్‌కు ఉందని అన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ 10 రోజుల క్రితమే ఫోన్ చేసి ఆహ్వానించారు. జాతీయ పార్టీ గురించి ఎలాంటి చర్చ జరగలేదు. బీజేపీ గురించి నా అభిప్రాయం, కేసీఆర్ అభిప్రాయం ఒక్కటే. బీజేపీ అంటే వ్యక్తిగతంగా నాకేమీ వ్యతిరేకత లేదు. విధానాలపరంగానే విమర్శిస్తానని అన్నారు. బీజేపీకి ఆల్టర్నేటివ్‌గా ఒక ప్రత్యామ్నాయాన్ని అభివృద్ధి చేయాలన్నదే కేసీఆర్ ముఖ్య ఉద్దేశ్యం. దివంగత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూకి కేసీఆర్ పెద్ద అభిమాని. కేసీఆర్‌కు అన్ని విషయాలపై చాలా క్లారిటీ ఉంది. బీజేపీ వల్ల రాబోయే రోజుల్లో ప్రమాదం పెరుగుతుంది. దేశ రాజకీయాలపై సీఎం కేసీఆర్ నాకన్నా ఎక్కువ స్టడీ చేశారు. మమతా బెనర్జీ కన్నా అన్ని విషయాలపై కేసీఆర్ బాగా వివరణ ఇవ్వగలరు. కేసీఆర్ తర్వలో అన్ని విషయాలను క్లియర్‌గా చెబుతారు అని అన్నారు. తాను రాజకీయాల నుంచి రిటైర్‌మెంట్ తీసుకుని సంతోషంగా ఉన్నాను. రాజకీయాల్లో కొనసాగే ఆసక్తిలేదని కేసీఆర్‌తో చెప్పాను. మా భేటీలో బీఆర్ఎస్ గురించి ప్రస్తావన రాలేదు. కాంగ్రెస్ వీక్ అవుతుంది కాబట్టి.. బీజేపీకి గట్టి కౌంటర్ అటాక్ ఇవ్వాలి. బీజేపీ వైఖరి వల్ల అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ట దెబ్బతీంటోంది. గల్ఫ్ దేశాల నుంచి వచ్చిన తాఖీదులతో దేశ గుడ్ విల్ దెబ్బతింటోంది.

బీజేపీ పాలనలోని లోపాలను గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లేవారు లేరు. బీజేపీ లక్ష్యం కాంగ్రెస్ ముక్త్ భారత్ కాదు. అపోజిషన్ ముక్త్ భారత్ అన్నారు. ఏపీలో బీజేపీ బలంగా ఉందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. బీజేపీకి తాను వ్యతిరేకం కాదని, ఆ పార్టీ విధానాలకు వ్యతిరేకమని ప్రకటించారు. బీజేపీకి చెక్ పెట్టాలంటే ప్రతిపక్షాలు బలంగా ఉండాలన్నారు. దేశంలో ప్రతిపక్షం ఉండొద్దన్నది బీజేపీ విధానమని పేర్కొన్నారు. వ్యతిరేకించినవారిపై ఈడీ, సీబీఐ, ఐటీతో దాడులు చేయిస్తున్నారని ఉండవల్లి అరుణ్‌కుమార్ దుయ్యబట్టారు. ఇకపోతే భారతీయ జనతా పార్టీ వల్ల దేశానికి ప్రమాదం పొంచి ఉందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం బీజేపీని ఢీకొంటున్న సీఎంలు ఎవరూ లేరు. కేసీఆర్, మమత మాత్రమే బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న కేసీఆర్‌కు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని ఉండవల్లి స్పష్టం చేశారు. బీజేపీని ఎదుర్కొనే దమ్ము కేసీఆర్‌కు ఉందని ఉండవల్లి తేల్చిచెప్పారు. ఆదివారం కేసీఆర్‌తో జరిగిన చర్చల సారాంశాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో పంచుకున్నారు. మొత్తానికి మీరు అనుకుంటున్నట్టు జాతీయ పార్టీ



గురించి చర్చ జరగలేదు. ఆంధ్రాకు నువ్వు ఇంఛార్జి అనే విషయం చర్చకు రాలేదు. బీజేపీ విషయంలో నేను అనుకున్నదే ఆయన అనుకున్నారు. బీజేపీని సరిగ్గా వ్యతిరేకించకపోతే రాబోయే రోజుల్లో ప్రమాదాలు తప్పవని కేసీఆర్ చెప్పారని అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఏపీలో భారతీయ జనతా పార్టీ బలంగా ఉంది. ఏపీలో ఏ పార్టీ నెగ్గినా బీజేపీతోనే ఉంటాయి. బీజేపీని వ్యతిరేకించే పరిస్థితి లేదు. కేసులకు భయపడి మొన్నటిదాకా బాబు వ్యతిరేకించలేదు.. ఇవాళ జగన్ కూడా వ్యతిరేకించడం లేదు. పవన్ కళ్యాణ్ కూడా బీజేపీకే మద్దతిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మీద ఒక్క మాట కూడా అనరు. ఈ పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీ మీద వారికి వ్యతిరేకత లేదని ఉండవల్లి స్పష్టం చేశారు. మోదీ ప్రధాని కావటంలో అభ్యంతరం లేదు. అయితే వారి విధానాలు బాగాలేవు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో నాలుగైదు దేశాలు క్షమాపణలు కోరాయి. ప్రపంచంలోని అన్ని దేశాల మీద మనం ఆధారపడ్డాం. మన దేశంపై కూడా ఇతర దేశాలు ఆధారపడ్డాయి. ముస్లింలు, క్రైస్తవులకు వ్యతిరేకం అని ముద్ర పడితే చాలా నష్టపోతాం. కానీ దీనికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని ఉండవల్లి తేల్చిచెప్పారు.

దేశంలో అపోజిషన్ ఉండొద్దనే ఉద్దేశంతో బీజేపీ కేసులు పెడుతోంది. ఏదో ఒక రకంగా నోరు మూయించే ప్రయత్నం చేస్తున్నారు. ఒక రాష్ట్ర సీఎం బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ.. వారిని ఎదుర్కొనే దమ్ము కేసీఆర్‌కు ఉందన్నారు. బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఎదగాలని చెప్పారు. సాగు, తాగునీటితో పాటు కరెంట్ తో పాటు ఇతర సమస్యలపై చాలా హోం వర్క్ చేశారు. దాని మీద చెబుతుంటే నేను ఆశ్చర్యపోయానని ఉండవల్లి తెలిపారు. బీజేపీకి చెక్ చెప్పకపోతే.. ఆ పార్టీకి ఉన్న 36 శాతం ఓటు బ్యాంకు పెరిగే ప్రమాదం ఉంది. బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. మళ్లీ త్వరలోనే పిలుస్తానని చెప్పారు. లంచ్‌లో ప్రశాంత్ కిషోర్ కూడా ఉన్నారు. ఆయన చర్చలో ఎక్కువ పార్టిసిపేషన్ చేయలేదు. హరీశ్‌రావు రీసివ్ చేసుకున్నారు, ఆయనతో అర గంట పాటు చర్చించిన తర్వాత కేసీఆర్‌తో సమావేశమయ్యాను. చాలా విషయాలపై కేసీఆర్ క్లారిటీగా ఉన్నారు. ఆధారాలతో సహా చర్చించారు. ఈ దేశంలో ఉన్నటువంటి పరిస్థితి ఇది. రాబోయే రోజుల్లో ఇలా అవ్వబోతోంది. దీని కోసం ఏం చేయాలో చర్చించాం. మళ్లీ పిలుస్తాను రావాలన్నారు. రావడానికి అభ్యంతరం లేదని చెప్పాను. మనమంతా అండర్ స్టాండింగ్‌గా ఉండాలన్నారు. తన పార్టీ తరఫున ఉండాలని ఆయన అడగలేదని ఉండవల్లి స్పష్టం చేశారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో మంత్రి ఈశ్వర్



(రామ కిష్టయ్య సంగన భట్ల-ధర్మపురి) : రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకు కేసీఆర్ నేతృత్వంలో ని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నదని సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

ధర్మపురి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించిన మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న తెరాస ప్రభుత్వం రైతు ఆర్థిక స్వావలంబన దిశగా దూసుకుపోతోందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా కోటి 20లక్షలఎకరాలక సాగు నీరు అందిస్తున్న విషయం గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో ప్రతి పల్లే అంకాపూర్, గంగ దేవునిపల్లె లాగా పంటలలో పోటీ పడుతున్నాయన్నారు. కేంద్రం ఎంపిక చేసిన 20గ్రామాలలో తెలంగాణ లోని 19గ్రామాలు ఉండడం నిదర్శనం అన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రలు పోషించిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులను ఇవ్వడం జరుగుతున్నదని, అదే ఉద్యమ స్ఫూర్తితో, ఉత్తమ సేవలందించాలని కోరారు. చైర్మన్ రాజ్ ఉద్యమ కాలం నుండి పార్టీపట్ల విధేయతతో సేవ చేశారనీ, వాస్తవానికి తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామన్నారు. గత కమిటీలు నాదుమాత్రాలని, ప్రస్తుతం రైతులకు మేలుచేసే వారికే పదవులున్నారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్ ప్రభుత్వ నియమిత చైర్మన్ రాజేశ్ కుమార్, వైస్ చైర్మన్ సునీల్ కుమార్, డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, జెడ్పీటీసీలు అరుణ, రాజేందర్, రమేశ్, మనోహర్ రెడ్డి, ఎంపీపీలు రాజమణి, జమున, రమేశ్, వైస్ ఎంపీపీ మహిపాల్, రైతు కమిటీ అధ్యక్షుడు భీమయ్య, పాక్స్ చైర్మన్ నరేశ్, దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామయ్య, ఎఎంసి సెక్రటరీ రాజశేఖర్, సూపర్ వైజర్ వరలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు కైసర్, మండల తెరాస అధ్యక్షులు శేఖర్, అధికారులు, పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో తెలంగాణ ఆదర్శం

**రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు**
**మంత్రి వేముల ప్రశాంతరెడ్డి**

నిజామాబాద్,జూన్13: ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో అగ్ర స్థానంలో నిలిచిందని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చాలాచోట్ల ధాన్యం సేకరణ లక్ష్యం దిశగా చేరుకుంటుందని అన్నారు. జిల్లా మంత్రిగా ఇది తనకు గర్వంగా ఉందన్నారు. ఉమ్మడి నిజామాబాద్ అధికశాతం ధాన్యం సేకరించామని తెలిపారు. కేంద్రం దుర్మార్గం వల్ల ధాన్యం సేకరణలో ఆలస్యమైనా రైతు పండించిన చివరి గింజనూ కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఏ రైతూ ఇబ్బంది పడకూడదన్న సీఎం కేసీఆర్ సూచనల మేరకు అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా సేకరించామని పేర్కొన్నారు. ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని, ఈ విషయంలో అధికారుల నిబద్ధతతో పనిచేశారని తెలిపారు.



సేకరించిన ధాన్యాన్ని ట్రాన్స్‌పోర్టు చేసేందుకు రవాణా శాఖ సిబ్బంది ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎక్కడికక్కడ అధికారులకు సహకరిస్తూ పీఏసీఎస్ చైర్మన్లు కీలక భూమిక పోషించారని అభినందించారు. ధాన్యం కొన్నాక నగదును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఇందులో కేంద్రం ఇప్పటి వరకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఆహార ధాన్యం సేకరణలో కీలకంగా పనిచేసిన ఉమ్మడి జిల్లా అధికారులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పరితపించే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టమని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు పండించిన పంటను వంద శాతం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతు పక్షపాతి సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా ఉమ్మడి జిల్లా రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం: ఎమ్మెల్యే

కరీంనగర్,జూన్13: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గ్రామాల్లో కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తేవడానికి తెలంగాణ ప్రభుత్వం 'మన ఊరు.. మన బడి' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఆధునిక హంగులతో తరగతి గదులను నిర్మించనున్నట్లు చెప్పారు. విద్య నేర్చుకోవడం ద్వారానే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో 172 పాఠశాలలు 'మన ఊరు.. మన బడి' కింద ఎంపికయ్యాయన్నారు. టీఆర్ఎస్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బీజేపీకి ప్రత్యామ్నాయం కేసీఆర్ మాత్రమే

### జాతీయపార్టీ ప్రకనటతో రాజకీయాల్లో చర్చ

### దేశానికి ఆదర్శంగా తెలంగాణ పథకాలు: గంగుల

కరీంనగర్,జూన్13: బీజేపీకి ప్రత్యామ్నాయం కేసీఆర్ మాత్రమేనని, దేశ ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.కేసీఆర్ జాతీయ పార్టీ ప్రకటనతో దేశ వ్యాప్తంగా చర్చ మొదలైంది. తాను ఎల్లప్పుడూ కేసీఆర్ వెంటే ఉంటానని అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా స్థానిక రాంనగర్లో 35 లక్షలతో మార్కెట్ ఆధునీకరణ పనులకు మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. పల్లెలన్ని పట్టణాలుగా



మారాలని...పల్లెలు, పట్టణాల్లా మెరవాలన్నారు. గతంలో మహిళలు, ప్రయాణాల్లో నగరంలో టాయిలెట్స్ కోసం బయటి కెళ్లాలంటే ఇబ్బందులు పడే వాళ్ళు.ఆ సమస్యలను అధిగమించాలని నగరం పరిశుభ్రంగా ఉండాలని.23 టాయిలెట్స్ పట్టణ ప్రగతిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం మహిళల కోసం ప్రత్యేకంగా పింక్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.అందులో వారికి కావాల్సిన అన్ని సమకూరుస్తాం. టాయిలెట్ల ఏర్పాటు పై మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.నగరంలో మార్కెట్లు లేక రోడ్లపై అమ్మేవారికోసం ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ఏర్పాటు చేసామని మంత్రి తెలిపారు. ప్రజలు 80 ఏళ్ళు పాలించిన వారి పాలనను ప్రజలు చూసారు.8 ఏళ్లలో మా పాలన చూసారు. తెలంగాణలో జరిగినఅభివృద్ధి తమ వద్ద కావాలని కోరుకుంటున్నారు. ఎన్టీఆర్ పార్టీ ప్రారంభించిన్నపుడు 13 నెలల్లో ఆయనను చూసి అధికారం ఇచ్చారు.ఇప్పుడు అదే ప్రజలు కేసీఆర్ పాలన ను చూస్తున్నారు..కావాలని కోరుకుంటున్నారు.గుజరాత్ లో మహిళలు నీటికి , రైతులు సాగునీటి కి ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై చర్చ జరుగుతోంది.ప్రజలు ఏది అయితే కోరుకుంటారో కేసీఆర్ అదే చేస్తాడు...దేశంలో బీజేపీ కి ప్రత్యామ్నాయం కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం నీళ్లు కమలాపూర్ రైతుల కాళ్ళు కడుగుతున్నాయని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారు. గత పాలకులు రైతులను పట్టించుకోలేదని..టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నామన్నారు. రైతుల పండించిన వడ్లను కేంద్రం కొనకపోతే రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి అండగా నిలిచిందన్నారు. ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో లక్ష రూపాయలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 8 ఏళ్ల నుండి సొంత గ్రామంలో కనీసం బస్టాండ్ కూడా కట్టించలేని స్థితిలో ఈటల ఉన్నారని..మంత్రిగా పనిచేసి సొంతూరు అభివృద్ధి పట్టించుకోలేదంటూ మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే అయివుండి కూడా గ్రామ సభకు రాడని..ప్రజల కష్టాలు కూడా తెల్సుక స్థితిలో ఈటెల రాజేందర్ ఉన్నారన్నారు. ఇక నుండి కమలాపూర్ నీది కాదు నాది.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా..లేకపోతే మరోసారి ఓట్లు అడగను అంటూ కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు.

## ఇడి ముందు హాజరైన రాహుల్

### ర్యాలీగా రావడంపై స్మృతి అభ్యంతరం

న్యూఢిల్లీ,జూన్13: నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఈడీ ముందు రాహుల్ గాంధీ హాజరయ్యారు. అయితే భారీ ర్యాలీ తీస్తూ ఈడీ ఆఫీసుకు వెళ్లారు. దీన్ని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ ధర్నా చేయడం లేదని, రాహుల్ గాంధీకి చెందిన రెండు వేల కోట్ల ఆస్తుల్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఆరోపించారు. నిరసన ప్రదర్శనలతో దర్యాప్తు సంస్థపై వత్తిడి చేస్తున్నారని, అక్రమ ఆస్తుల్ని కాపాడు కునేందుకు దర్యాప్తు సంస్థపై కాంగ్రెస పార్టీ వత్తిడి తెస్తోందని, చట్టం కన్నా ఎవరూ గొప్ప కాదు అని, రాహుల్ గాంధీ కూడా అంటూ మంత్రి ఆరోపించారు. గాంధీ ఫ్యామిలీపై ఉన్న ఈడీ కేసు గురుంచి మీడియాకు ఆమె వివరించారు. అసోసియేట్ జర్నల్స్ లిమిటెడ్‌ను 1930లో స్థాపించారు. వార్తాపత్రికను నడిపించాలన్న ఉద్దేశంతో ఆ సంస్థను స్టార్ట్ చేశారు. ఆ సమయంలో ఆ పత్రికలో అయిదు వేల మంది స్వాతంత్య సమరయోధులున్నారని, కానీ ఇప్పుడు ఆ సంస్థ గాంధీ ఫ్యామిలీ చేతుల్లోకి వెళ్లిపోయినట్లు మంత్రి స్మృతి తెలిపారు. పత్రిక ఓనర్‌షిప్‌ను ఒకే కుటుంబానికి ట్రాన్స్‌ఫర్ చేశామని, ఎందుకంటే ఆ పత్రికను రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా మార్చారని ఆమె అన్నారు. భోజన విరామానికి ముందు సుమారు 3 గంటల పాటు ఈడీ అధికారులు రాహుల్ గాంధీని విచారించారు.





## వానకాలం సాగు సమస్యలు పరిష్కరించాలని జనగామ తహశీల్దారు కార్యాలయాల ఎదుట తెలంగాణ రైతు సంఘం ధర్నా

**జనగామ జూన్ 13 (ప్రజామంటలు):** వానా కాలం సాగు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూతెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా జనగామ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రం డిప్యూటీ తహసీల్దార్ గారికి అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య చందు నాయక్, నాయకులు ఉర్సు కుమార్, ఆనందం, ప్రభాకర్ రెడ్డి, రామచొక్క%శీ%, కిషన్, గుగులోత్ ప్రభాకర్, కర్ర నర్సిరెడ్డి, నల్ల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులపై అర్ధరాత్రి దాడి చేయాల్సిన అవసరం ఏముందో...?

### - బిజెపి చీఫ్ బండి సంజయ్



**హుస్నాబాద్ జూన్ 13 (ప్రజా మంటలు):** గౌరవెల్లి భూ నిర్వాసితులపై పోలీసులు అర్ధరాత్రి అరాచకానికి పాల్పడ్డారని బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ భూ నిర్వాసితులపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామన్నారు. అర్ధరాత్రి వెళ్లి భూ నిర్వాసితులపై దాడి చేయాల్సిన అవసరమేముందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సీఎం అర్ధరాత్రి ఫామ్ హౌస్ నుంచి పాలించడం మానుకోవాలన్నారు. మహిళల పట్ల కూడా అసభ్యంగా ప్రవర్తించారంటూ ఫైర్ అయ్యారు. ఇండ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోకుండా ఏళ్ల తరబడి కాలయాపన చేయడం అన్యాయమన్నారు. వెంటనే గౌరవెల్లి నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగబోదని బండి సంజయ్ అన్నారు.

## 25 వ వార్డులో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్యటన

**జనగామ జూన్ 13 (ప్రజామంటలు):** పట్టణ ప్రగతిలో భాగంగా 25 వ వార్డులో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ వార్డులో ఉన్న సమస్యలు కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత వివరించారు. వార్డులో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ సమస్యను



వారి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. వార్డులో ఉన్న డ్రైనేజీ కాలువలు పరిశీలించారు. ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, స్పెషల్ ఆఫీసర్ ఎల్లేశ్, సీనియర్ లైన్మెన్ లక్ష్మయ్య, ఆర్.పి. బాల లక్ష్మి, జగదీష్, శంకర్ పాల్గొన్నారు.



పి సి సి పిలుపు మేరకు బి జె పి కేంద్రసర్కార్ దమననీతిని ప్రదర్శిస్తూ ,కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీలకు ఈ డి నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో ఈడి కార్యాలయం వద్ద ర్యాలీ ధర్నాలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

జనగామ ఏ సీ రెడ్డి నగర్‌లో పట్టణ ప్రగతిలో సిసి రోడ్ అండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఆద్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ బానోతు కాశీం కు వినతి పత్రం సమర్పణ. పాల్గొన్న, శాఖా కార్యదర్శులు బూడిది అంజమ్మ, పందిళ్ళ కళ్యాణి, పల్లె లలిత, మారబోయిన మల్లయ్య, రాగల అనిల్, కుంటి అన్నపూర్ణ, జూకంటి లావణ్య, బిట్ల లక్ష్మి, సుకన్య, గంగమ్మ, లక్ష్మి, మరియమ్మ, నరసమ్మ, రమా ప్రణయ్, సతీష్. బిల్ కలెక్టర్ నోముల వినయ్



# ప్రజా వ్యతిరేక పాలనను ప్రతిఘటిస్తాం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్

**కోరుట్లజూన్ 13(ప్రజా మంటలు):** కేంద్రంలో బిజెపి పార్టీ తెలంగాణలో అధికార అ తెరాస పార్టీలు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న దృష్ట్యా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ రెండుసార్లు అధికారం ఇచ్చిన కూడా ప్రజలను మోసం చేస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కుటుంబ పాలన కొనసాగిస్తున్న ఆరోపించారు నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మికులు చేయాలని అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టి డిమాండ్ చేశారు ఆగస్టు నెలలో ఏడవ తేదీన కోరుట్ల డివిజన్ కేంద్రంలో సిపిఐ జిల్లా మహాసభ సమావేశం నిర్వహించిన తెలిపారు ఈ



పిలుపునిచ్చారు సోమవారం రోజున సిపిఐ జిల్లా కమిటీ సమావేశం టీ ప్రభాకర్ భవన్లో జరిగింది ఈ ఈ సమావేశంలో వి ఎస్ బోస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ ఓట్లు వేసిన ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ కేవలం అంబానీ ఆధార్ కార్పొరేట్ శక్తులకు అండదండలుగా ఉంటున్నారని పెంచిన పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకులు వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు తెలంగాణలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెరాస ప్రభుత్వానికి సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్ టేకుమళ్ళ సమ్మయ్య జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు చెన్న విశ్వనాథన్ వెన్న సురేష్ ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుతారి రాములు ఎండి ముఖరం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇ రామిళ్ళ రాంబాబు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నం రాధా కొక్కుల శాంత విద్యార్థి యువజన సంఘ నేతలు అందే వంశీకృష్ణ ఎండి సమీర్ మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా నేతలు మునుగు రి హనుమంతు చెన్న వేణి దశరథం తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆహార తనిఖీ అధికారులపై చర్యలు తీసుకోండి

**కరీంనగర్, జూన్ 13( ప్రజామంటలు):** జిల్లాలో అనుమతి లేని ప్రైవేట్ హెూటల్, రెస్టారెంట్, హాస్టల్ లను తనిఖీలు



నిర్వహించకుండా విధులకు రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆహార తనిఖీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి అన్నారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కి డివైఎఫ్ఐ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్ తిరుపతి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బోడ మోహన్ నాయక్ డివైఎఫ్ఐ నాయకులు సునీల్ లతోకలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం నరేష్ తిరుపతి మాట్లాడుతూ అనుమతి లేని హెూటల్ యాజమాన్యాలు కలికి అల వాటుపడి ప్రజలను భోజనము టిఫిను రేట్లు అడ్డు అదుపు లేకుండా వారి ఇష్టానుసారంగా వసూలు చేస్తూ ఆర్థికంగా నష్టపోతూ, అనారోగ్యాలకు సామాన్య ప్రజలు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హెూటళ్లలో రెస్టారెంట్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా విచ్చలవిడిగా ఆర్థిక దోపిడి చేస్తున్న అనుమతి లేకుండా హెూటల్ యాజమాన్యాలతో ఆహార తనిఖీ అధికారులు కుమ్మక్కయ్యారని పలువురు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని తెలిపారు. అనుమతి లేకుండా ఒక్కొక్కరి దగ్గర ఐదు వేల నుండి 6వేల వరకు భోజన వసతి గృహాలు ఏర్పాటు చేస్తామని ప్రైవేటు హాస్టల్ ఏర్పాటు చేసి కల్తీ ఆహారం కుళ్ళిన కూరగాయలతో భోజనాలు ఏర్పాటు చేసి ప్రైవేట్ హాస్టల్ యాజమాన్యాలు మోసం చేస్తున్న వారిని పట్టించుకోకుండా కనీసం తనిఖీలు నిర్వహించకుండా అధికారులు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చి హాస్టల్ యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారని వారు అన్నారు. ఆహార తనిఖీ అధికారులు కార్యాలయంలో ఎప్పుడు చూసినా కార్యాలయానికి తాళం వేస్తున్నారు తప్ప నామమాత్రంగా అటెండర్లు అప్పుడప్పుడు వచ్చి పోతున్నారు తప్ప అధికారులు మాత్రం సంతకాలు పెట్టి వేల రూపాయల జీతాలు తీసుకుంటున్నారని వారు అన్నారు. విధులకు రానీ అధికారులపై చర్యలు తీసుకోవాలని తమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన గాని పై అధికారులు మంత్రులు స్పందించ కపోవడం చాలా బాధాకరం వారు అన్నారు. ఇప్పటికైనా పై అధికారులపై చర్యలు తీసుకొని అనుమతులు లేని ప్రైవేట్ హాస్టల్ హెూటల్ రెస్టారెంట్లపై శాఖాపరమైన చర్యలు తీసుకొని సామాన్య ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు కోరారు.లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

## హోహోహో... నీటి ట్యాంకర్లతో నిలువు దోపిడి

### దందాగా మారిన నీటి ట్యాంకర్లు

### రెట్టింపు ఛార్జీల వసూలు

**సికింద్రాబాద్, జూన్ 13 ( ప్రజామంటలు):** వేసవి నీటి ఎద్దడిని జలమండలి నీటి ట్యాంకర్ నిర్వాహకులు తమకు




అనుకూలంగా మార్చుకొని, ప్రజల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ నిలువుదోపడికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇటీవల ఎండలు దంచికొడుతుండటంతో సిటీలో చాలా చోట్ల భూగర్భజలాలు బాగా అడుగంటి పోయాయి. దాంతో బోర్లల్లో నీటి లభ్యత తగ్గింది. కొళాయిల ద్వారా వచ్చే నీరు ఎటూ సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి ఎద్దడి కారణంగా నీటి ట్యాంకర్ల కు గిరాకి పెరిగింది. ఇదే అదనుగా తీసుకొని నీటి ట్యాంకర్ల డ్రైవర్లు, ఓనర్లు, జలమండలి సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తూ ప్రజల నుంచి రెట్టింపు డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి 5 వేల లీటర్ల నీటి ట్యాంకుకు రూ 500, 10వేల లీటర్ల ట్యాంకు కు రూ 1000 చెల్లించాల్సి ఉంటుంది. ఆన్లైన్ లో కాకుండా ట్యాంకర్లు వచ్చినప్పుడే డ్రైవర్లకు నగదును ఇవ్వాల్సి ఉంటుంది. అయితే నీటి డిమాండ్ ను అవకాశంగా తీసుకొని నిర్ణీత రుసుం కన్నా రెట్టింపు వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారని బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ సెక్షన్ పరిధిలోని పలువురు జలమండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. తాను ఈనెల 8 న ఐదు వేల లీటర్ల ట్యాంకర్ కోసం బుక్ చేశానని, కాని ఇంతవరకు ట్యాంకర్ రాలేదని, అదే తన తర్వాత బుక్ చేసిన తన ఏరియాలోని వారికి మాత్రం వెంటనే ట్యాంకర్ వచ్చిందని ఓ బాధితుడు ప్రజామంటలు ప్రతినిధితో మాట్లాడుతూ వాపోయాడు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి నీటి ట్యాంకర్ల దందాను అరికట్టి, సామాన్యులకు నిర్ణీత రేటుకే సకాలంలో నీటి ట్యాంకర్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### 50 సం.నిండిన ప్రతి మత్స్యకారుడికి

## 5 వేల రూ.. పింఛను ఇవ్వాలి

**జనగామ జూన్ 13 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో ఉన్న మత్స్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు గారికి వినతి



పత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పంపర మల్లేశం, మునిగెల రమేష్ మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతంగా ఉన్నా మత్స్యకారుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగానే ఉందని, పాలకులు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు ఓటు బ్యాంకు కోసంమే మత్స్యకారులను వినియోగించుకుంటున్నారని వారు అన్నారు. ఎన్నికల ముందు ఏవో కొన్ని పథకాలు పెట్టి లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత చేప పిల్లల పథకం నిరుపయోగంగా మారిందని, కాంట్రాక్టర్ల జేబుల్లోకి మత్స్యకారుల సొమ్ము పోతుందని అన్నారు. కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం వల్ల నాసిరకం పిల్లలు పోస్తున్నారని, సరైన సమయంలో చెరువులలో పిల్లలు పోయడం లేదని అన్నారు. అందుకోసమే ఉచిత చేప పిల్లల బదులుగా సొసైటీలకు నేరుగా 10 లక్షల నగదు చెక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి మత్స్యకారుడికి 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వడపల్లి రాజు జిల్లా ఉపాధ్యక్ష సహాయ కార్యదర్శులు గౌరవమైన సమ్మయ్య, చొప్పరి బిక్షపతి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, చింతల శ్రీనివాస్, కండ్లకొల కిషన్, ఈదునూరి యాకయ్య, తోడెన్గల మల్లయ్య, సిహెచ్ నరసయ్య, లింగయ్య, ఎం. రాజు, పి నరసింహులు, బి సోమయ్య పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలోని ఏకశిల హై స్కూల్ లో 2022-23 విద్యా సంవత్సరం నారాయణ టెక్నో స్కూల్ గా మార్చి స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులపై వత్తిడి చేస్తూ 300% నుండి 400 % అధిక ఫీజు కట్టాలని, లేని యడల అడ్మిషన్ తొలగిస్తామని బెదిరిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొవాలని టిజివిపి, వి.ఎస్. ఎఫ్, ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో మంగళంపల్లి రాజు, గన్ను కార్తీక్ లు జనగామ జిల్లా డి.ఇ.ఒ కి పిర్యాదు చేశారు..

### దళితుల ఆర్థిక అభివృద్ధి

## సాదనకే దళిత బంధు....

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సారంగాపూర్ జూన్ 13(ప్రజామంటలు):** సారంగాపూర్ మండల మాజీ సర్పంచ్ అసాల జయ కు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్ ను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అనంతరం సారంగాపూర్ కి చెందిన గుర్రపు రాజయ్య కి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీ తో మంజూరైన



ట్రాక్టర్ నీ లబ్దిదారులకు ఎమ్మేల్యే డా. సంజయ్ కుమార్ అందజేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సురేందర్, మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, మండల రైతు బందు సమితి కన్వీనర్ కొల శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ రిజనల్ మేనేజర్ గంగాధర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మురుగన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కడారి పోచమ్మ మృతి

**రఘునాథపల్లి జూన్ 13 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కడారి పోచమ్మ (85) అనారోగ్యంతో చనిపోగా, రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ సందర్శించి



పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారితో పాటు జనగామ జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కడారి నాగేశ్వర్, గాదె మహేందర్ రెడ్డి, పేర్ని రవి కురుమ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కడారి చిన్న నాగేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి, కడారి మహేందర్, కుమార్, యాదగిరి, ఆంజనేయులు, బొట్ల రాజు, కర్రె బుజ్జయ్య, లక్ష్మి నారాయణ, ఐలా మల్లేష్ , షగ వెంకట్ నర్సు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపకం

**సారంగాపూర్ జూన్ 13(ప్రజా మంటలు):** జిల్లా పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో కల్లెడ గ్రామంలో సోమవారం 2306 గొర్రెలకు 422 మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని డాక్టర్ పి,ప్రియాంక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ కందుకూరు పూర్ణచందర్,బి రాజేష్



ఆఫీస్ సబార్డినేట్స్ రాజు, అనిత వెంకటమ్మ, గ్రామ సర్పంచ్ మహేశ్వరరావు, ఎంపిటిసి పురుషోత్తం గౌడ్ సింగిల్విండో చైర్మన్ సందీప్ , గొల్ల, కురుమ, యాదవ సంఘం సభ్యులు గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

## పల్లె పకృతి వనాలతో గ్రామాలలో అహ్లాద వాతావరణం

### - ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్

**భీమదేవరపల్లి జూన్ 13 (ప్రజామంటలు):** మండలంలోని రాంనగర్ గ్రామ పంచాయితీలో జరుగుతున్న నర్సరీ, పల్లె ప్రకృతి వనం, మిషన్ భగీరథ నీరు, పారిశుద్ధ్య పనులు, అవెన్యూ ప్లాంటేషన్ పనులను ఎంపీడీఓ లంకపల్లి భాస్కర్ సోమవారము పరిశీలించారు. సిబ్బందికి మొక్కల పెంపకంపై పలు సూచనలు చేశారు.



ప్రభుత్వం గ్రామాలలోని ప్రజలకు ఆహ్లాద వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించి పల్లె ప్రకృతి వనాలను నిర్మిస్తుందని తెలిపారు. ఆయన వెంట ఏఈఈ రాజమల్లారెడ్డి, వాటర్ గ్రిడ్ ఏఈఈ సాయికృష్ణ, గ్రామ సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జనసేన సభ్యత్వ కిట్లను పంపిణీ చేసిన నాయకులు

**మెట్ పల్లి జూన్ 13 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మారుతి నగర్ లో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీసుకున్న నిర్ణయం లో భాగంగా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, వారి ఆదేశాల మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువత కార్యదర్శి మూల హరీష్ గౌడ్ ముఖ్య అతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావుల మధు ఆదేశాలతో కోరుట్ల నియోజకవర్గంలో మారుతి నగర్ లో జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్ల పంపిణీ కార్యక్రమం గంగం అజయ్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రషీద్, జగన్నాథ్ రాజ శేఖర్ , అబ్దుల్ సమీర్, జగన్నాథ్ శంకర్, బద్దం శిరీష్ రెడ్డి, రాచకొండ కరుణాకర్, బర్ల రాజేందర్, సంగెపు శ్రీవిషాల్, అథిక్, రాజోజి కార్తిక్ బొమ్మేన రాజు, బర్ల రాజేందర్ మంద వినోద్, గొడిసెల బాలు గౌడ్ ముండాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



రామ్ నగర్ లోని రైతు బజార్ ఆధునికీకరణ పనులకు భూమి పూజ చేసి, పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభించిన బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరీ శంకర్, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులు.



## పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే రసమయి...

**మానకొండూర్ జూన్13, (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో ఈరోజు వైభవంగా జరిగిన శ్రీ.పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అనంతరం సీసీ రోడ్లను ప్రారంభించిన రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్, మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్. ఆయనతో ఆయనతో పాటు కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సుడా ఛైర్మెన్ శ్రీ.జీవి.రామకృష్ణారావు మరియు జడ్పిటీసీ సభ్యుడు శ్రీ.తాళ్ళపల్లి శేఖర్ గౌడ్.

## రజతాలు సాధించిన శ్రీనిధిని అభినందించిన ఎమ్మెల్యే రసమయి...

**తిమ్మాపూర్ జూన్13 (ప్రజామంటలు):** మలేషియా దేశంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో రెండు రజత పతకాలు సాధించిన శ్రీనిధిని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ క్యాంపు కార్యాలయంలో అభినందించారు.

ఈ సంధర్భంగా రసమయి మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం పోరండ్లకు చెందిన పార్నంది శ్రీనిధి మలేషియా దేశంలో జరిగిన అంతర్జాతీయ కాంటినెంటల్ షాటోకాన్ కరాటే పోటీల్లో గెలుపొందడం హర్షనీయమన్నారు. ఆమె విజయాలు క్రీడాకారులకు స్ఫూర్తిని కల్గించాలని కోరారు. గ్రామ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగి పతకాలు సాధించడం అందరికీ గర్వకారణమని తెలిపారు. కూతురు శ్రీనిధి విజయం వెనుక వికలాంగుడైన తండ్రి చంద్రయ్య కృషి ఉందని అన్నారు. పేద దళిత కుటుంబంలో పుట్టి ఆటో డ్రైవర్ గా పని చేసుకుంటూ కూతురుని చదివిస్తూ, కరాటేలో శిక్షణను ఇప్పిస్తున్న తండ్రి ప్రోత్సాహాన్ని ఆయన అభినందించారు.

కేంద్రీయ విద్యాలయంలో ఎనిమిదో తరగతి చదువుతున్న శ్రీనిధి గత నెల 29, 30 తేదీలలో మలేషియాలో అండర్ 14 విభాగంలో జరిగిన పోటీలలో రెండు రజతాలు సాధించడం దేశానికే గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు.

కటాస్ లో, కుమిటిలో రజత పతకాలు సాధించినందుకు అభినందిస్తూ బాలికలు సైతం అన్నీ రంగాల్లో రాణిస్తున్నారని, భవిష్యత్తులో మరింత స్థాయికి ఎదుగాలని ఎమ్మెల్యే రసమయి ఆకాంక్షించారు.

## పాత బీట్ బజార్‌లో పట్టణ ప్రగతి

**జనగామ జూన్ 13 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రగతి 11 రోజు పర్యటనలో పాత బీట్ బజార్, ఉల్లిగడ్డ బజార్ లో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతు పాత బీట్ బజార్ లో గత 15 సంవత్సరాల పైనుండి 2-2- 151 గల ఇల్లు పూర్తి స్థాయిలో మూసివేయడం వల్ల శిదిలావస్దకు చేరిందని, దీంతో పాము ఇంటిలోకి వస్తున్నాయని, చెత్త చెదారం వలన క్రిమి కీటకాలు కూడ వస్తున్నాయని, ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని కమిషనర్, అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని ప్రత్యేక అధికారికి వార్డు సభ్యులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, మున్సిపల్ ప్రత్యేక అధికారి జితేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారి మంద లక్ష్మి, లైన్ మెన్ ఏల ప్రదీప్, అర్.పి. నాగమణి, వార్డు సభ్యులు రామిని హరీష్, పన్నీరు శ్రీనివాస్, వల్లంకొండ శ్రీనివాస్, తెరల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి భూనిర్వాసితులకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎకరాకు 15 లక్షలు పరిహారం ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీది

**హుస్నాబాద్ జూన్ 13 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎకరాకు 15 లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీ ది అని అక్కన్నపేట జెడ్ పి టి సి భూక్య మంగ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ కాసర్ల అశోక్ బాబు అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మాణములో బాగంగా పాత ముంపు ప్రాంతం(1.42 శతకోటి ఘనపుటడుగులు) క్రింద 1814.33 ఎకరాల భూమి భూసేకరణ కొరకు రూ.38.11 కోట్ల రూపాయలు 2011 సంత్సరం లోనే చెల్లించామని అన్నారు. మరియు కొత్తది ముంపు ప్రాంతంకొరకు 2055.17 ఎకరాల భూమి భూసేకరణ కోరకు అవసరం కాగా ఇందులో 1971.10 ఎకరాల భూమి కి రూ.159.96 కోట్ల రూపాయల పరిహారము చెల్లించి, 2017 నుంచి ఎకరాకు 6.95 లక్షల నష్టపరిహారం తో భూసేకరణ జరిగిందని గుర్తు చేశారు. మిగిలిన 84.07 ఎకరాల భూమికి ప్రభుత్వము నుండి నష్టపరిహారం డబ్బులు మంజూరు అయినప్పటికీ ఇట్టి భూమి కి సంబందించిన రైతులు పరిహారము తీసుకొనుటకు ముందుకు రావడం లేదని, రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా ఎకరాకు 15 లక్షల పరిహారం ను పెంచినపటికి, రైతులు ముందుకు రావటం లేదన్నారు. వీటికి సంబందించి త్వరలో రిపోర్ట్ తయారు చేసి కేంద్రం ప్రభుత్వ చట్టం ప్రకారం ఎకరాకు 3.94 లక్షల చొప్పున కోర్టులో డిపాజిట్ చేసి చట్ట ప్రకారం త్వరలో సేకరించబడుతుందని తెలిపారు.

**ఇళ్ళకు పరిహారం ఇచ్చారు – రిసర్వే జరుగుతుంది**

గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మాణములో బాగంగా పాత ముంపు ప్రాంతం క్రింద 693 ఇండ్లు ముంపుకు గురి అయ్యాయని, ఇందులో 683 ఇండ్లుకు రూ.83.00 కోట్ల రూపాయల పరిహారము చెల్లించి సేకరించబడ్డాయి అని మిగిలిన 10 ఇండ్లలో 5 ఇండ్లు కుటుంబ తగాదాలు మరియు మిగతా 5 ఇండ్లకు రిసర్వే చేయమని సంబంధిత నిర్వాసితులు కోరినందున ఇవ్వలేక పోయినాము అని తెలిపారు. ప్రస్తుతము ఇట్టి ఇండ్ల సమస్యలు పరిష్కారమైనందున వీటికి రిపోర్ట్ చేసి పంపనైనది. త్వరలో పరిహారము చెల్లించబడు తుంది అని ఈ సందర్భంగా తెలిపారు.

**పునరావాస పునరోపాది –పరిహారము:**

గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మాణములో బాగంగా పాత ముంపు ప్రాంతం క్రింద పునరావాస పునరోపాది (R&R) కు సామాజిక సర్వే చేసి అప్పటి G.O. 68 క్రమంగెజిట్ నెం.55 ను ప్రచురించి, గ్రామము లో (937) PDFsగా మరియు 49 PAF గా గుర్తించ నైనది. అయితే డబ్బులు తక్కువ వస్తున్నాయని వారు కోరటం తో , రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా 18 సం. దాటిన ప్రతి ఒక్కరికీ 8 లక్షల చొప్పున పరిహారం ను %G.O.Ms.No.23 ప్రకారము ప్రత్యేకంగా ప్రకటించనైనది.

ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల ఎంపీపీ మాలోత్ లక్ష్మి భీలు నాయక్, ZPTC భూక్యా మంగ శ్రీనివాస్ , మార్కెట్ చైర్మెన్ కాసర్ల అశోక్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మెన్ ఐలెని అనిత , మాజీ zptc మాలొత్ భీలు నాయక్ , మాజీ మార్కెట్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, అక్కన్నపేట మండల TRS పార్టీ అద్యక్షులు పెసరు సాంబరాజు, సర్పంచ్ లు మరియు ఎంపీటీసీ లు పార్టీ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ-యాప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### - సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల

**ధర్మపురి జూన్ 13 (ప్రజా మంటలు):** ఈ క్లాస్ రూమ్ యాప్ ను విద్యార్థులు ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోని వినియోగించు



కోవాలని మంత్రి సూచించారు. విద్యార్థుల కోసం యాప్ లో ఆంగ్ల మాధ్యమం, తెలుగు మాధ్యమ కోర్సులు ప్రవేశ పెట్టామని మంత్రి అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న విద్యార్థులు ఈ-యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. సోమవారం ధర్మపురి లో షాది ఖానా, టి.టి.డి కళ్యాణ మండపంలో సివిల్స్, పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న విద్యార్థుల శిక్షణా శిబిరంలో మంత్రి ఈశ్వర్, ఎస్సి శాఖ మరియు ఎల్.ఎం.కొప్పుల ట్రస్ట్ ఆధ్వర్యంలో 850 రైటింగ్ ప్యాడ్స్ అందచేశారు.

నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ 1.31 లక్షల ఉద్యోగాలను ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్లో భర్తీ చేశారని,ప్రస్తుతం ఖాళీగా ఉన్న 90 వేల ఉద్యోగాల భర్తీ చేస్తున్నామని, స్థానికులకు 95% ఉద్యోగ అవకాశాలు దక్కేలా నూతన జీవన విధానం ఆమోదింపజేసుకున్నామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గ పరిధిలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దక్కెందుకు అవసరమైన సహాయసహకారాలు అందిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం అందజేస్తుందని, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించ దానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని, మనకు ఉద్యోగం లభిస్తుంది అనే నమ్మకంతో విద్యార్థులు కృషి చేసి పూర్తి ఏకాగ్రతతో పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని కలెక్టర్ జి.రవి సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సంగీ సత్తెమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జగిత్యాల ఆర్డీఓ మాధవి, ఎస్సి వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు వార్డులలో పారిశుధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**జగిత్యాల జూన్ 13(ప్రజా మంటలు):** జగిత్యాల పట్టణములో 4వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 09, 10, 25 వార్డులలో వార్డులను సందర్శించి, పారిశుధ్య పనులనుపరిశీలించి, పారిశుధ్య వాల్ పోస్టర్ ను అంటిస్తూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే



డా సంజయ్ కుమార్ గారు.అనంతరం ఈఈఎస్ ఎల్ సంస్థ వారు వీధి దీపాల పర్యావేక్షణ విషయం లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ లింగం పెట్ లో 4.60లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశామని, జగిత్యాల జిల్లాగా ఏర్పడ్డ తర్వత పట్టణ విస్తరణ నేపథ్యంలో లింగం పెట్ ను పట్టణంలో కలపడం జరిగింది అని, జగిత్యాల పట్టణానికి రైల్వే స్టేషన్ ఒక తలమానికం అని, కానీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేదని, అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్బన్ పార్క్ ఏర్పాటు దృష్ట్యా పట్టణానికి అతి దగ్గరలో ఉన్న అంబారీ పెట్ అటవీ ప్రాంతం ను ఎంచుకొని కోటి కి పైగా రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, రైల్వే స్టేషన్ రోడ్డులో చెత్త వేయటం, ముళ్ళ చెట్లు రోడ్డుకు అడ్డంగా పెరగటం పట్ల కొంత చొరవ చూపాలని, రైల్వే అధికారులు ముళ్ళ పొదల విషయం లో, నిరుపయోగంగా ఉన్న క్వార్టర్ లు అసాంఘిక కార్యకలాపాలు నిలయం గా మారాయని రైల్వే అధికారులు, పోలీస్ శాఖ వారు దృష్టి కేంద్రీకరించాలని కోరారు.

ధరూర్ క్యాంప్ 18 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, ఎలుక బావి వాడకు 7వేల మీటర్ ల పైప్ లైన్ ఏర్పాటు, మాతా శిశు కేంద్రం నిర్మాణం వల్ల తల్లి పిల్లకు ఉపయోగంగా ఉంటుంది అని పట్టణంలో ఓపెన్ జిమ్ లు, పార్కులు, ఇస్లాం పుర లో బస్తీ దవాఖాన, లింగం పెట్ లో గంగమ్మ గుడి అభివృద్ధి, స్మశాన వాటిక అభివృద్ధి చేశామని, లింగం చెరువు లో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశామని , బీట్ బజార్ లో 4 కోట్ల తో సమీకృత మార్కెట్ నిర్మాణం చేపట్టామని అన్నారు.పట్టణంలో ఈ ఈ ఎస్ ఎల్ వారి అధ్వర్యంలో వీధి దీపాల పర్యవేక్షణ సరిగా లేదని ఉదయం 7:30నీ.తర్వాత వెలగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ లు వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు, సిరికొండ భారతి రాజయ్య, అరుముల్ల నర్సమ్మ (పవన్)కౌన్సిలర్ లు కూతురు రాజేష్, జుంభర్తి రాజ్ కుమార్, కమిషనర్ స్వరూప రాణి, డిఈ రాజేశ్వర్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ఆనంద్ రావు, బ్రహ్మాండ భేరి నరేష్, సుధాకర్ రావు, రాజ్ కుమార్, ప్రశాంత్ రావు, పృథ్వి, నరేష్, చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, రమేష్, రాము, అంజా గౌడ్, కోటేశ్వర రావు, నర్సయ్య, నాచుపల్లి రెడ్డి, గంగాధర్, నరేందర్, గంగారెడ్డి, లాల్ మహమ్మద్, నర్సింహం, రాకేష్, సంకే మహేష్..మున్సిపల్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి భూనిర్వాసితులపై లాఠీ ఛార్జ్ చేయడం హేయమైన చర్య

### బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి

**హుస్నాబాద్ జూన్ 13 (ప్రజా మంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ట్రయల్ రన్ చేస్తామని, చెప్పడంతో భూనిర్వాసితులను అక్రమంగా, దౌర్జన్యంగా గూడాటి పల్లి గ్రామ ప్రజలను ఖాళీ చేయించే, సమయంలో నిర్వాసితులపై లాఠీచార్జి చేయడం హేయమైన చర్యను బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సంద ర్భంగా నిర్వాసితులు గూడాటిపల్లి గ్రామం నుంచి పాదయాత్రగా వచ్చి, ఆర్డీవో కార్యాలయం వద్ద బైఠాయించగా, వారికి బీజేపీ జిల్లా పార్టీ పక్షాన సంఘీభావం ప్రకటించి, వారితో 2 గంటల పాటు అంబేద్కర్ కూడలి వద్ద బైఠాయించారు. ఆందోళన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బొనగిరి రవి, మహిళా మోర్చా కార్యదర్శి స్వరూప, చిగురుమామిడి మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్, మండల కార్యదర్శి గొల్ల మధు, బీజేవైయం మండల అధ్యక్షులు కొయ్యగా కార్తీక్, బీజేపీ నాయకులు భూక్యా నవీన్ నాయక్, భూనిర్వాసితులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





హొసన్ పర్తి శివారులో రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని యువకుడి శవం లభ్యమైంది. ఆ యువకుడు ధరించిన షర్ట్ పై ముల్కనూర్ గ్రామంలోని విక్రమ్ టైలర్ స్టిక్కర్ ఉంది. ములుకనూర్ ప్రాంత వాసిగా రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు.

## స్కందగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

**సికింద్రాబాద్, జూన్ 13 (ప్రజామంటలు):** పద్మారావునగర్‌లోని స్కందగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం ఏర్పాటైంది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.పీ. భగవాన్



మాట్లాడుతూ...శ్రీ రంగనగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ పేర 1979 లో తాము కాలనీ వాసులతో కలసి ఓ అసోసియేషన్ ఏర్పాటు చేశామని, తాజాగా దాని పేరు మార్చుతూ " స్కందగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ "గా కొత్త పేరును నిర్ణయించామన్నారు.త్వరలోనే నూతన కమిటీని ఎన్నుకుంటామన్నారు. ఈసందర్భంగా అసోసియేషన్ కొత్త పేరు కలిగిన బోర్డును ఆవిష్కరించారు. పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం కేక్ ను కట్ చేశారు. కాలనీ లో ప్రజల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడానికి కృషి చేస్తున్న అసోసియేషన్ కార్యవర్గాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ టీ.ఆర్.కే. పట్నాయక్, మెంబర్స్ జగదీష్ యాదవ్, సాయిరామ్, దేవేందర్, ఎం.ఆర్.పీ. బాబు. డాక్టర్ సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

## స్కై ఫౌండేషన్ 206వ ఫుడ్డు డ్రైవ్

**సికింద్రాబాద్, జూన్ 13 ( ప్రజామంటలు):** సికింద్రాబాద్ పద్మారావునగర్ కు చెందిన స్కై ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు ఆదివారం జంట నగరాల్లోని పలు ప్రధాన రహదారుల ఫుట్ పాత్ లపై దుర్భర జీవితం గడుపుతున్న అనాధలకు తమ 206 వ అన్నదాన కార్యక్రమం కింద ఫుడ్డు ప్యాకెట్లను



అందచేశారు. ఈసందర్బంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా.వై.సంజీవ్ కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని అనాధలు, అభాగ్యుల సంక్షేమం కోసం ఆశ్రయం కల్పించి, వారికి ఉపాధి పనులను చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, మెంబర్స్ కుషి కోమాల్, కీర్తి, హరీష్, నిశాంత్, అఖిల్, ఇర్ఫాన్, శ్రీనాథ్, పాల్గొన్నారు.

## పేషంట్ల స్ట్రెచర్లపై చెత్త తరలింపు

### గాంధీ ఆసుపత్రిలో సిబ్బంది నిర్వాకం
### శానిటేషన్, సెక్యూరిటీ విభాగాలపై పర్యవేక్షణ లోపం

**సికింద్రాబాద్, జూన్ 13 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో శానిటేషన్, సెక్యూరిటీ నిర్వహణ అస్తవ్యస్థంగా మారింది. పేషంట్ల కోసం వినియోగిం చాల్సిన స్ట్రెచర్లను ఆసుపత్రిలోని చెత్త బ్యాగులను తరలించడానికి



వాడుతున్నారు. ఇక మహిళ సెక్యూరిటీ గార్డులకు కనీసం యూనిఫారాలను సంబందిత కాంట్రాక్టర్ ఇవ్వకపోవడంతో వారిలో కొందరు సివిల్ డ్రెస్ లో డ్యూటీలు చేస్తుండగా, మరికొందరు ప్లాస్టిక్ కవర్లను యూనిఫారాలుగా వాడుతున్నారు. సంబందిత కాంట్రాక్టర్ సంస్థ నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే ఇలాంటివి చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. అధికారులు స్పందించి శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని పలువురు కోరుతున్నారు.

## సేవా,సుపరిపాలన-గరీబ్ కళ్యాణ్ బిజెపి పాలన

**కోరుట్ల జూన్ 13 (ప్రజా మంటలు):** పట్టణ 12వార్డ్,145 బూత్‌లో గడప గడపకు ప్రధాని మోదీ గారి 8 సంవత్సరాల పాలనలో బీజేపీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేని మహేశ్ మరియు పట్టణ ప్రధాన



కార్యదర్శి మోలుమూరి రాజ్ మురళి, కోరుట్ల పట్టణ ఇంచార్గ్ కరండ్ల మధుకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో 145 వ భూత్ అధ్యక్షులు నరవెని అశోక్,బీజేపీ ఉపాధ్యక్షులు కంతం ఉదయ్, బిజెవైఎమ్ జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్,వివిధ మోర్చాలా అధ్యక్షులు ,ఆకుల రంజిత్,తకూర్ ప్రవీణ్ సింగ్,వెంకట స్వామి, ఏం.ఏ అక్మల్, BJYM బిజెవైఎమ్‌లు నవీన్,దమ్మ సంతోష్,అందుర్తి శ్రీనివాస్,మహేష్ పాల్గొన్నారు



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధ ప్రయత్నం

### – అడ్డుకున్న పోలీసులు

**భీమదేవరపల్లి జూన్ 13 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తూ ఉండగా పోలీసులు అడ్డుకోవడంతో ధర్నా చేసి పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ మరియు మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప మాట్లాడుతూ, గౌరవెల్లి రిజర్వాయర్ గూడాటిపల్లి గ్రామంలో అర్ధరాత్రి భూ నిర్వాసితులను అకారణంగా అరెస్టు చేసి భయబ్రాంతులకు గురిచేయడం అమానుషమని అన్నారు. దాడి చేసిన పోలీసుల వ్యవహార శైలి అప్రజాస్వామికం అని అన్నారు. మహిళలని కూడా చూడకుండా వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.

## పలు గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్పి చైర్ పర్సన్

**జగిత్యాల రూరల్ జూన్ 13(ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలంలోని హనుమాజిపెట్, పొరండ్ల, బాలపెల్లి, హైదర్ పల్లి, అనంతారం, తక్కలపెల్లి, గుల్లపేట, పొలాస గ్రామాల్లో పల్లె ప్రకృతి, వైకుంటధామం, కంపోస్ట్ షేడ్లను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , జెడ్పీ చైర్ పర్సన్ దావా



వసంత సురేష్ లు ప్రారంభించారు. గ్రామానికి చెందిన లబ్ది దారులకు సీఎం సహాయ నిది, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి, అనంతరం గుల్లపెట్ గ్రామంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా 21 లక్షల తో పాఠశాల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి, గ్రామంలో అంగన్ వాడి భవనాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్ , పాక్స్ చైర్మన్ సందీప్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ రాజేశ్వరి, ఎమ్మార్వో నవీన్, ఎంపీవో రవి బాబు తదితరులు పాల్గొన్నారు.




హైద్రాబాద్ లోని ఎస్.వి.కె భవన్ లో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న ఎస్.ఎఫ్.ఐ.జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం.



మదీనా మజీద్ గుండ్లగడ్డ ప్రెసిడెంట్ ఎం.డి.అత్తర్ హజ్ యాత్రకు వెళుతున్న సందర్భంగా జనగామ వైష్ణవి గార్డెన్ లో పూలమాలలతో సత్కరించారు. పాల్గొన్న అడ్వకేట్ జమాల్ షరీఫ్, అంకుసవాలి, తహసీన్, అఫ్జల్, పాషా, ఖాజా, జాకీ, హర్షద్, అమ్జత్.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**గొల్లపల్లి జూన్ 13 ప్రజా మంటలు:** గొల్లపల్లి మండలములో గోవిందుపల్లి చిల్వకోడూర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాల నిర్వహించారు. ఐదు



సంవత్సరములు నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో గోవింద పల్లె భీమ్ రాజ్ పల్లే అంగన్వాడీ టీచర్స్ స్కూల్లో జాయిన్ చేయడం జరిగినది వారికి ప్రీస్కూల్ సర్టిఫికెట్స్ ద్వారా పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగినది మరియు 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ తల్లులకు ఇవ్వడం జరిగినది కోవిడ్019 యొక్క ప్రాధాన్యత మరల కేసులు పెరుగుతున్నాయని మాస్కు తప్పనిసరిగా శానిటైజర్ దూరం పాటించవలెను అని తల్లులకు వివరించడం జరిగినది తల్లులకు పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత ఆట పాట కథ కబుర్లు సంభాషణ మంచి అలవాట్లు తల్లులకు అవగాహన కల్పించి అంగన్వాడీ కేంద్రాలలో నమోదు సంఖ్యను పెంచాలని వివరించండి అయినది ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మమత సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ ఏఎన్ఎం రజిత అంగన్వాడీ టీచర్లు సరోజిని పద్మ విజయ నర్మద ఆశా వర్కర్లు స్వప్న ఆకుల విజయ గర్భవతులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## 'బహ్మాస్త్ర'కు చిరు వాయిస్ ఓవర్

ఆ బ్రహ్మాస్త్రం' విధి తన అరచేతి రేఖల్లో చిక్కుకుందన్న విషయం ఆ యువకుడికే తెలియాలి. అతనే శివ' అంటున్నారు మెగాస్టార్ చిరంజీవి. రణబీర్ కపూర్, ఆలియాభట్ జంటగా నటించిన చిత్రం 'బహ్మాస్త్ర' చిత్రంలోని హీరోకు సంబంధించి డైలాగ్. తెలుగులో 'బ్రహ్మాస్త్ర: మొదటిభాగం శివ' విడుదల కానున్న ఈ చిత్రానికి చిరంజీవి వాయిస్ ఓవర్ ఇచ్చారు. హీరో క్యారెక్టర్‌ను పరిచయం చేస్తూ ఆయన చెప్పిన డైలాగ్‌లు ఆకట్టుకుంటున్నాయి. దీనికి సంబంధించిన వీడియో క్లిప్‌ను చిత్ర బృందం విడుదల చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, అక్కినేని నాగార్జున్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ నెల 15న ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 9న సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి రాజమౌళి సమర్పకుడు. బాలీవుడ్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'బ్రహ్మాస్త్ర'. తెలుగులో ఈ సినిమా 'బ్రహ్మాస్త్రం' పేరుతో విడుదల కానుంది. 'బ్రహ్మాస్త్రం' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రధాన నటీనటుల ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్స్ కు మంచి రెస్పాన్స్ లభించింది. పాన్ ఇండియా స్థాయిలో హిందీ తమిళం తెలుగు మలయాళం కన్నడ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయనున్నారు. సౌత్ ఇండియాలో దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి 'బ్రహ్మాస్త్రం' సినిమాకు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కింగ్ నాగార్జున – జక్కన్నతో పాటుగా ఇప్పుడు చిరంజీవి కూడా ఈ చిత్రంలో భాగం అవుతుండటంతో తెలుగులోనూ ఈ ప్రాజెక్ట్ పై ఆసక్తి రెట్టింపు అవుతోంది.



## సాయిపల్లవి ఓ మంచి నటి: రానా కితాబు

సాయి పల్లవికి తెలుగింట ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. సుకుమార్ లాంటి దర్శకుడే ఆమెను లేడీ పవర్‌స్టార్ అని పిలిచారంటే ఆమెకున్న ఫాలోయింగ్ ఏంటో అర్థమవుతోంది. సినిమా సినిమాకు అభిమానుల్లో ఆమె క్రేజ్ పెరుగుతూనే ఉంది. తనతో పని చేసిన ప్రతి ఒక్కరూ ఆ బ్యూటీపై ప్రశంసల వర్షం కురిపిస్తారు.



ఇప్పుడు ఆ వంతు రానా దగ్గుబాటి దగ్గరకు వచ్చింది. వీరిద్దరి కలయికలో వేణు ఊడుగుల దర్శకత్వంలో 'విరాట పర్వం' చిత్రం తెరకెక్కింది. ఈ నెల 17న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు రానా,సాయిపల్లవి. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సాయి పల్లవి గురించి రానా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సాయిపల్లవి గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. ఇప్పటి వరకూ ఆమె నటించిన ఎన్నో అద్భుతమైన పాత్రలు చూసి తను మంచి నటి అని మెచ్చుకున్నాం. 'విరాటపర్వం' కథ విన్నప్పుడు.. సినిమా ఎలా ఉంటుంది? ఎవరి పాత్రలు ఎలా ఉంటాయో అన్న క్యూరియాసిటీతోపాటు కాస్త టెన్షన్ కూడా ఉండేది. చిత్రీకరణ పూర్తయిన తర్వాత అనుకున్న దానికన్నా అద్భుతంగా అవుట్‌పుట్ వచ్చింది. ఇదంతా సాయిపల్లవిలో సింప్లిసిటీ, నిజాయతీ వల్లే సాధ్యమైంది. సాయి పల్లవి మన సినిమాకు దొరికిన మంచి నటి. ఆమెను జాగ్రత్తగా చూసుకుందాంఅని అన్నారు. విరాటపర్వం'. డి. సురేష్ బాబు సమర్పణలో ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా జూన్ 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లోకి రానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ వరంగల్ లో ఆత్మీయ వేడుక నిర్వహించింది. చిత్ర బృందంతో పాటు తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఎంపీ పసునూరి దయాకర్ ఎమ్మెల్యే వినయ్భాస్కర్ దర్శకుడు తరుణ్ భాస్కర్ ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## డిఫరెంట్ స్టోరీలతో నిఖిల్ అడుగులు

మొదటి నుంచి కూడా నిఖిల్ డిఫరెంట్ కంటెంట్ వైపు వెళుతున్నాడు. కొత్తదనం ఉన్న కథలను .. విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ వస్తున్నాడు. తన సినిమాల బ్జడెట్ పెరగకుండా చూసుకుంటూ .. తన మార్కెట్ తగ్గకుండా జాగ్రత్తపడుతూ వస్తున్నాడు. నిఖిల్ తన కెరియర్ ను మొదలు పెట్టిన దగ్గర నుంచి ఆడియన్స్ తో గ్యాప్ రాకుండా చూసుకున్నాడు. కానీ ఈ సారి అనుకోకుండానే గ్యాప్ పెరిగిపోయింది. అందుకు ఒక కారణం కరోనా అయితే మరో కారణం ఈ సారి ఆయన ప్లానింగు దెబ్బతినడమేననేవారు లేకపోలేదు. 'అర్జున్ సురవరం' తరువాత నిఖిల్ నుంచి సినిమా రావడంలో ఆలస్యం జరిగిన మాట నిజమే. అయితే అక్కడ వచ్చిన ఆ గ్యాప్ ను ఈ ఏడాదిలో ఫిలప్ చేయడానికి అన్నట్టుగా ఆయన వరుస ప్రాజెక్టులను లైన్లో పెట్టేశాడు. ఆయన తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'కార్తికేయ 2' రెడీ అవుతోంది. చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను జూలై 22వ తేదీన విడుదల చేయనున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా అలరించనున్న ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. ఇక ఆ తరువాత గీతా ఆర్ట్స్ 2లో చేసిన '18 పేజెస్' సినిమా సెప్టెంబర్ లో విడుదల చేయనున్నారు. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించి న ఈ సినిమాలోను కథానాయిక అనుపమనే కావడం విశేషం. ఈ రెండు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఆ తరువాత ఏడాది ప్రథమార్ధంలోనే ఆయన రెండు సినిమాలను దింపడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. ఒకటి గ్యారీ బీహెచ్ దర్శకత్వంలోని 'స్పై' సినిమా .. రెండోది సుధీర్ వర్మ దర్శకత్వంలోని మరో సినిమా. దీనికి ఇంకా టైటిల్ ను ఖరారు చేయలేదు. ఇలా నిఖిల్



నాలుగు ప్రాజెక్టులను లైన్లో పెట్టేసుకుని కూర్చున్నాడు. ఒకదాని తరువాత ఒకటిగా ఇవి థియేటర్లలో దిగిపోనున్నాయి. ఈ నాలుగు సినిమాల తరువాత నిఖిల్ మళ్లీ చందూ మొండేటి దర్శకత్వంలో మరో సినిమాను చేయనున్నట్టుగా చెప్పుకుంటున్నారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన స్క్రిప్ట్ పై కసరత్తు నడుస్తోందట. ఇది ఈ ఇద్దరి కాంబినేషన్లో వస్తున్న మూడో సినిమా కావడం విశేషం.

## స్టార్ ప్రొడ్యూసర్స్.. స్మాల్ సినిమాలు

కొంతమంది స్టార్ ప్రొడ్యూసర్స్ భారీ సినిమాలు చేస్తూనే మినిమమ్ బడ్జెట్ సినిమాలు.. స్మాల్ హీరోల మూవీస్ చేస్తున్నారు. బిగ్ స్టార్స్ మూవీస్ కి టైమ్ పడుతుండటంతో యంగ్ హీరోలతో సినిమాలకు రెడీ అయిపోతున్నారు.ఇప్పటికే సితార ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ ఓ పక్క బిగ్ స్టార్స్ తో సినిమాలు చేస్తూనే స్మాల్ హీరోలతోనూ సినిమాలు చేస్తోంది. ఇదే ఫార్ములాని ఫాలో అవుతూ గత కొంత కాలంగా యువీ క్రియేషన్స్ స్మాల్ హీరోలకు స్మాల్ మూవీస్ కి అండగా నిలుస్తూ విభిన్నమైన కమర్షియల్ మూవీస్ ని అందిస్తోంది. ఇప్పటి వరకు స్టార్ హీరోలతో మాత్రమే సినిమాలు నిర్మిస్తూ వస్తున్న స్టార్ ప్రొడక్షన్ కంపనీ మైత్రీ మూవీమేకర్స్ కూడా తాజాగా యంగ్ హీరోలతో సినిమాలకు రెడీ అయిపోయింది. కిరణ్ అబ్బవరం హీరోగా రెండు కోట్లకు మించిన బడ్జెట్ తో ఓ చిన్న సినిమాని నిర్మిస్తోంది. ఈ మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది. ఇదిలా వుంటే తాజాగా మరో భారీ నిర్మాత



చిన్ని సినిమాలని నిర్మించడం మొదలు పెట్టారు.
ఆయనే పాన్ ఇండియా చిత్రాల ప్రొడ్యూసర్ డీవీవీ దానయ్య. ఇటీవల మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ లతో రాజమౌళి డైరెక్షన్ లో దానయ్య 'ట్రిపుల్ ఆర్' మూవీని నిర్మించిన విషయం తెలిసిందే.
ఈ మూవీ తరువాత దానయ్య బిగ్ స్టార్స్ తో భారీ సినిమాలు చేస్తూనే స్మాల్ మూవీస్ కి రెడీ అయిపోతున్నారు. ఓ స్టార్ డైరెక్టర్ తో కలిసి మీడియం రేంజ్ స్మాల్ మూవీస్ కి శ్రీకారం చుడుతున్నారు. ఓ పక్క నత నతయుడిని హీరోగా పరిచయం చేసే పనుల్లో బిజీగా వున్న ఆయన బిగ్ మూవీస్ తో పాటు బ్యాక్ టు బ్యాక్ మీడియం రేంజ్ స్మాల్ మూవీస్ ని కూడా నిర్మించబోతున్నారు. యంగ్ టాలెంట్ కి సపోర్ట్ గా నిలబోతున్నారు.మ ఇప్పటికే ఇద్దరు యంగ్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తున్నారు. 'డీజే టిల్లు' మూవీతో సూపర్ హిట్ ని సొంతం చేసుకున్న సిద్దూ జొన్నలగడ్డతో ఓ మూవీని ఇప్పటికే పట్టాలెక్కించారు. మరో యంగ్ హీరో నవీన్ పొలిశెట్టితోనూ మరో మూవీకి శ్రీకారం చుట్టారు. త్వరలో మరి కొంత మంది మినిమమ్ రేంజ్ హీరోలతో సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నారు. ఇలా భారీ చిత్రాలతో పాటు స్టార్ ప్రొడ్యూసర్స్ మినిమమ్ గ్యారెంటీ సినిమాలకు శ్రీకారం చుడుతుండటం టాలీవుడ్ లో శుభ పరిణామమని అంటున్నారు.



## మృతుని కుటుంబానికి సహాయం

**కొడిమ్యాల జూన్ 13 (ప్రజామంటలు):** మండలంలోని రాంసాగర్ గ్రామానికి చెందిన నరాల జలందర్ గత నెలలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా, ఆ కుటుంబానికి డబ్బు తిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన ఏలేటి కమలాకర్ రెడ్డి పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేసారు మరియు కమలాకర్ అన్న యువ సేన సభ్యులు బియ్యం బస్తా తో పాటు నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో ముత్యంరెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గోల్కొండ రాజు మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండపల్లి సతయ్య డబ్బు సంజీవ రెడ్డి గోల్కొండ వెంకటేష్ ఆకునూరి శ్రీను గాజుల అంజయ్య నరాల రవి బండపల్లి నర్సయ్య కూంపల్లి తిరుపతి ఆకునూరి శంకర్ పాల్గొన్నారు

## పవన్ సరసన కేతిక శర్మ

పవన్ కళ్యాణ్ ప్రస్తుతం వరుస పెట్టి సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఈ ఏడాది 'భీమ్లానాయక్'తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నాడు. ప్రస్తుతం 'హరి హర వీర మల్లు' చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉండగానే మరో సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్ళాడు. తమిళంలో సూపర్ హిట్టయిన 'వినోదయ సిత్తం' రీమేక్‌ను త్వరలో మొదలు పెట్టనున్నాడు. ఒరిజినల్ వెర్షన్‌ను తెరకెక్కించిన సముద్రఖని రీమేక్‌ను కూడా తెరకెక్కిస్తున్నాడు. సాయిధరమ్ తేజ్ మరో ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్‌గా మారింది.
ఈ చిత్రంలో హీరోయిన్‌గా పలువరు పేర్లు అనుకున్న కేతిక శర్మను ఫైనల్ చేశారని సమాచారం. గతంలో ఈమె రొమాంటిక్, లక్ష్యం సినిమాలలో హీరోయిన్‌గా నటించింది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన రానుంది. జూలైలో షూటింగ్ ప్రారంభించనున్న ఈ చిత్రం కోసం పవన్ 20రోజుల కాల్షీట్లు ఇచ్చాడని టాక్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీ.జీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.



## చిరు ఇంటికి విక్రమ్ కమలహాసన్

ఒకే వేదిక మీద ఇద్దరూ కలవడం అరుదుగా జరుగుతుంటుంది. తాజాగా 'విక్రమ్'సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ కోసం హైదరాబాద్ వచ్చిన కమల్‌ను చిరంజీవి ఇంటికి ఆహ్వానించి సన్మానించారు. అనంతరం కొందరు హీరోల సమక్షంలో పార్టీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్‌ఖాన్ కూడా ఉన్నారు. ఈ ఫోటోలను చిరంజీవి ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. కమల్‌హాసన్, చిరంజీవి ఒకే వేదికపై ఉన్న ఓ పాత ఫొటో ఒకటి ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతుంది. 36 ఏళ్ల క్రితం జరిగిన ఓ వేడుకలో ఫొటో ఇది. కమల్‌హాసన్ నటించిన 'స్వాతిముత్యం' చిత్రం శతదినోత్సవ వేడుక హైదరాబాద్ దేవి థియేటర్‌లో జరిగింది. ఈ వేడుకకు బాలీవుడ్ దిగ్గజ నటుడు రిషికపూర్ హాజరయ్యారు. చిరంజీవి, రిషికపూర్ కమల్‌హాసన్‌కు శతదినోత్సవ జ్ఞాపికను బహూకరించారు. 36 ఏళ్ల క్రితం జరిగిన ఈ వేడుకలో ఫొటో సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. అప్పటి ఫొటోలో రిషి కపూర్ ఉంటే నేటి ఫొటోలో సల్మాన్‌ఖాన్ ఉన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com